LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 306, | పేజీలు -12 | గురువారం - 11 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,





## ఎస్సెల్బీసీ.. డిండి పూర్తి చేస్తాం

- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డిలతో కలిసి ఉమ్మడి నల్గొండ ప్రాజెక్టులపై సమీక్ష
- డిసెంబరు 2027 నాటికి శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం(ఎస్సెల్బీసీ) పనులు పూర్తి
- డిండి ఎత్తిపోతలను పూర్తి చేసి 3.61 లక్షల ఎకరాలకు నీళ్లు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం సర్వే చేయిస్తున్నాం

### అంతా బాగుంది కానీ!:కేటీఆర్

కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నామని, కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు

అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో ఉపఎన్నిక ఉంటుందన్న కేటీఆర్

మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో సర్వే చేయిస్తున్నామని, ఈ నియోజకవర్గంలో పరిస్థితి బాగుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నామని, అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో



ఉప ఎన్నిక ఉంటుందని చెప్పారు. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ. 5 వేలు పంచితే గెలుస్తామని మిగతా..2లో

## ఆ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలి

### తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అంశంపైనా ప్రస్తావన

- రాజ్‌నాథ్‌సింగ్‌కు రేవంత్ వినతి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్
- రాజీవ్ రహదారి విస్తరణకు 83 ఎకరాల భూమి కేటాయించాలని కోరిన సీఎం
- మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణంపై చర్చ



దిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన భేటీ అయ్యారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలిపారు. మిగతా..2లో




## తెలంగాణలో రికార్డు స్థాయికి తగ్గిన శిశు మరణాల రేటు...

- కేసీఆర్ మార్క్ పాలన అన్న హరీశ్ రావు
- జాతీయ సగటు 25 కాగా, తెలంగాణలో 18గా నమోదు
- ఇది మ్యాజిక్ కాదన్న హరీశ్ రావు
- కేసీఆర్ విజన్ వల్లే ఇది సాధ్యమయిందని వ్యాఖ్య

## చిచ్చు పెట్టడం కాదు.. ఢిల్లీ వెళ్లి నిధులు తేండి

### బీజేపీకి డీకే శివకుమార్ సవాల్




మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని అంటూ డీకే శివకుమార్ ఆగ్రహం

ఢిల్లీ వెళ్లి మేకెదాటు, మహదాయి అనుమతులు తేండంటూ సవాల్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆరోపణ

డీకే వ్యాఖ్యలకు ప్రతిపక్ష నేత అశోక ఘాటు కౌంటర్

## పీపీపీ విధానంలో ఏపీలో పది కొత్త వైద్య కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం

ఉత్తర్వులు జారీ చేసిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ




తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల వైద్య కళాశాలలు

కేపీఎంజీ అడ్వయిజరీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేసిన అధ్యయన నివేదికలను పరిశీలించిన ప్రత్యేక కమిటీ

## వైసీపీ కోరలు పీకేసినా... ఆ పాము విషం చిమ్ముతూనే ఉంది: నారా లోకేశ్

సీఎం చంద్రబాబు మాటలను వక్రీకరించారని లోకేశ్ మండిపాటు




ఫేక్ వీడియోలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శ

యూరియా, పథకాలపై కూడా నకిలీ ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్య

## ప్రజా శ్రేయస్సు కోసం ఐక్యంగా పని చేస్తాం

### అనంతపురంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ

- ★ రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్: చంద్రబాబు
- ★ అనంతపురం సభ... జగన్ పై చంద్రబాబు సెటైర్లు... కూటమి ఐక్యంగా ఉంటుందన్న పవన్
- ★ 15 నెలల్లోనే హామీలు నెరవేర్చామన్న చంద్రబాబు
- ★ మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు అంటూ జగన్ పై సెటైర్లు



- ★ రాయలసీమ రతనాలసీమగా మారతోందన్న పరిటాల సునీత

అనంతపురం: తాము నిర్వహించింది రాజకీయ సభ కాదని, 15 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాలను మార్చే ప్రభుత్వమని, సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదని, అదొక బాధ్యత అని అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, పెట్టుబడులను తరిమేసిందని చంద్రబాబు విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక, పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామని తెలిపారు. "నాడు పెన్షన్ల పెంపు అసాధ్యమన్నారు, తల్లికి వందనం పథకాన్ని ట్రోల్ చేశారు, ఉచిత బస్సు ప్రయాణం మిగతా..2లో



## జీఎస్టీ పరిధిలోకి మద్యం.. నిర్మలా సీతారామన్ ఏమన్నారంటే?




రాష్ట్రాల పరిధిలో మద్యంపై పన్ను తయారీపై ఎక్సైజ్ సుంకం, అమ్మకాలపై వ్యాట్ విధింపు

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరు




## 'సూపర్ సిక్స్' సూపర్ హిట్ అనడం సిగ్గుచేటు

- ప్రభుత్వంపై వైఎస్ షర్మిల ఫైర్
- సూపర్ సిక్స్ పథకాలపై కూటమి ప్రభుత్వానిది కొండంత ప్రచారం అని షర్మిల విమర్శ
- నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని సూటి ప్రశ్న
- తల్లికి వందనం పథకంలోనూ లక్షలాది మందికి అన్యాయం జరిగిందని వ్యాఖ్య

## సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్

సినిమాకు బలవంతపు విజయోత్సవాలు: వైఎస్ జగన్

చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి

కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు

ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో..

50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది

మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు.

తాడేపల్లి: కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని ఎద్దేవా చేశారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇదే చెప్పచోతున్నారు అని చెప్పుకొచ్చారు.



చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్థమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో మిగతా..2లో

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'.. ఈసీ

### రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ




ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ

ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం

## భారత్‌కు ట్రంప్ భారీ షాక్..

### 100 శాతం సుంకాలు విధించాలని ఈయూకు సూచన

రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన




చైనాపై కూడా ఇలాంటి చర్యలే తీసుకోవాలని అధికారులను కోరిన ట్రంప్

రష్యాపై ఆంక్షల సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు

# జీఎస్టీ పరిధిలోకి మద్యం..
## నిర్మలా సీతారామన్ ఏమన్నారంటే?

ఢిల్లీ: రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరుగా ఉన్న మద్యం అమ్మకాలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలనే చర్చ చాలాకాలంగా జరుగుతోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు చేపట్టి శ్లాబులను కుదించిన విషయం తెలిసిందే. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి మధ్యతరగతి జీవులకు ఊరట లభిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే మద్యంను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్న డిమాండ్ పై మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమేనని స్పష్టం చేశారు. మద్యాన్ని జీఎస్టీ పరిధిలోకి చేర్చాలా వద్దా అనే విషయంపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో తాను స్పందించేందుకు ఏమీలేదని తేల్చిచెప్పారు. ప్రస్తుత చట్టాల ప్రకారం.. మద్యం తయారీ, అమ్మకాలపై పన్ను విధించే అధికారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకే ఉంది. మద్యం తయారీపై ఎక్సైజ్ సుంకం విధించడం, మద్యం అమ్మకాలపై వ్యాట్ ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే మద్యం తయారీ, అమ్మకం ప్రభుత్వాలకు కీలక ఆదాయ వనరుగా మారింది. ఈ నేపథ్యంలో మద్యంను జీఎస్టీ పరిధిలోకి చేర్చితే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అందుకే ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరిస్తున్నాయి.

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'.. ఈసీ

ఢిల్లీ: దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే-ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది. రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## భారత్‌కు ట్రంప్ భారీ షాక్..
## 100 శాతం సుంకాలు విధించాలని ఈయూకు సూచన

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ విషయంలో మరో సంచలన నిర్ణయానికి తెరలేపారు. భారత్ నుంచి వచ్చే దిగుమతులపై ఏకంగా 100 శాతం వరకు సుంకాలు విధించాలని యూరోపియన్ యూనియన్ (ఈయూ) అధికారులను ఆయన కోరినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాను ఆర్థికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ కొత్త ఎత్తుగడ వేశారు. భారత్‌తో పాటు చైనాపై కూడా ఇదే తరహా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించే అంశంపై అమెరికా, ఈయూకు చెందిన సీనియర్ అధికారులు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన ట్రంప్, కీలక సూచనలు చేశారు. రష్యా ఆర్థిక వ్యవస్థకు అండగా నిలుస్తున్న భారత్, చైనాలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేసినట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేసే వరకు ఈ రెండు దేశాలపై 100 శాతం సుంకాలు కొనసాగించాలని ఆయన సూచించినట్లు పేర్కొంది. ఈ దేశాలు రష్యా నుంచి చమురు కొనడం వల్ల ఆంక్షల ప్రభావం తగ్గుతోందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై దిగుమతి సుంకాల భారాన్ని మోపింది. ఈ ఏడాది జులైలో 25 శాతం టారిఫ్ విధించగా, ఆ తర్వాత దాన్ని 50 శాతానికి పెంచింది. ఇప్పుడు ఏకంగా 100 శాతం సుంకాల కోసం యూరోపియన్ దేశాలను కూడా రంగంలోకి దించాలని చూడటం గమనార్హం. ఆసక్తికరంగా, ఈ ప్రతిపాదన చేసిన సమయంలోనే ట్రంప్ మరోవైపు భారత్‌తో వాణిజ్య సంబంధాలపై సానుకూలంగా స్పందించారు. వాణిజ్యపరమైన అడ్డంకులను తొలగించేందుకు భారత్‌తో కలిసి పనిచేస్తున్నామని, త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీతో ఈ విషయంపై చర్చిస్తానని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఒకేసారి కఠినమైన ప్రతిపాదనలు చేస్తూనే, మరోవైపు చర్చలకు సిద్ధమని చెప్పడం ట్రంప్ ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 'సూపర్ సిక్స్' సూపర్ హిట్ అనడం సిగ్గుచేటు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండానే 'సూపర్ హిట్' అని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, ప్రజలను నవ్వించే చర్య అని ఆమె ఘాటుగా విమర్శించారు. విజయవాడలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని 50 లక్షల మంది నిరుద్యోగుల్లో కనీసం ఒక్కరికైనా రూ. 3,000 భృతి అందిందా? అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని నిలదీశారు. పరిశ్రమలు స్థాపించకుండానే ఒప్పందాలు చూపి ఉద్యోగాలు సృష్టించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఇవ్వకుండానే సూపర్ సిక్స్ విజయవంతమైందని ఎలా చెబుతారని ఆమె ప్రశ్నించారు. ఇతర కీలక హామీల అమలు తీరును కూడా షర్మిల తప్పుబట్టారు. "ప్రతి నెలా మహిళలకు రూ. 1,500 ఇస్తామన్న హామీని గాలికొదిలేశారు. రైతుల విషయంలోనూ ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోంది. కేంద్రం ఇచ్చే రూ. 6,000కు అదనంగా ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం 44 లక్షల మంది రైతులకే రూ. 7,000 అందిస్తూ, దాదాపు 30 లక్షల మందికి కోత పెట్టారు" అని విమర్శించారు. అలాగే, 'తల్లికి వందనం' పథకంలో కూడా 87 లక్షల మంది విద్యార్థులకు గాను 20 లక్షల మందికి లబ్ధిని దూరం చేశారని ఆమె పేర్కొన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీపైనా స్పష్టత కొరవడిందని అన్నారు. ఇవే కాకుండా, ఏటా జాబ్ క్యాలెండర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛను, వ్యవసాయ సబ్సిడీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ చెల్లింపులు, పెట్రోల్-డీజిల్ ధరల తగ్గింపు వంటి కీలక హామీల ఊసే లేదని షర్మిల గుర్తు చేశారు. గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. ఇప్పటికైనా ఈ హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఎస్సెల్బీసీ.. డిండి పూర్తి చేస్తాం

హైదరాబాద్: డిసెంబరు 2027 నాటికి శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం(ఎస్సెల్బీసీ) పనులు పూర్తి చేసి నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. డిండి ఎత్తిపోతలను పూర్తి చేసి 3.61 లక్షల ఎకరాలకు నీళ్లు అందించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టులపై హైదరాబాద్‌లోని జలసౌధలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రహదారులు - భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఎస్సెల్బీసీ పునరుద్ధరణ చర్యలపై ఇంజినీర్లు రూపొందించిన నివేదికను ఈ నెల 15న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పెట్టి చర్చించి పనులు మొదలుపెడతాం. డిండి ఎత్తిపోతల్లోని 8 రిజర్వాయర్లను పూర్తి చేస్తాం. పాలమూరు ఎత్తిపోతల్లోని ఏదుల జలాశయం నుంచి దుందుభి వాగు ద్వారా నీటిని తీసుకునేందుకు సంబంధించిన పనులు ఐదు ప్యాకేజీలుగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో కొత్తగా 11 ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టాం' అని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఉదయసముద్రం ద్వారా నిత్యం బ్రాహ్మణవెల్లెం రిజర్వాయర్‌కు నీటి సరఫరా చేయాలి. ఈ జలాశయం పనుల అంచనాలు సవరించాలి. రూ.300 కోట్లు కేటాయించాలి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రూ.3 వేల కోట్లు ఖర్చు చేస్తే అన్ని ప్రాజెక్టులూ పూర్తవుతాయి' అని పేర్కొన్నారు.

# రాజీనామా ప్రసక్తే లేదు..
# ఏం చేసుకుంటారో చేసుకోండి
## రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

గోషామహల్: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు. కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు. తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు. తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యోగి ఆదిత్యనాథ్ తనకు ఫోన్ చేసి తిట్టారని అన్నారు. తాను చేసే కామెంట్స్ పార్టీపై కాదని, కొందరు నేతలపై మాత్రమే అన్నారు. కార్యకర్తలు ఆందోళన చెందవద్దని, ఢిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. కిషన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని చెప్పారు.

## చిచ్చు పెట్టడం కాదు.. ఢిల్లీ వెళ్లి నిధులు తేండి
# బీజేపీకి డీకే శివకుమార్ సవాల్

కర్ణాటక: కర్ణాటకలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ప్రజలను విడదీసి, మత విద్వేషాలతో చిచ్చు పెట్టడమే బీజేపీ నేతల పని అని, వారికి రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా విమర్శించారు. దమ్ముంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల అనుమతులు తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు. శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక అంతే ఘాటుగా బదులిచ్చారు. మీడియాతో మాట్లాడిన శివకుమార్, బీజేపీ నేతల తీరుపై మండిపడ్డారు. "బీజేపీ నేతలు రాజకీయాలు చేయడం తప్ప ఇంకేం చేస్తారు? మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం వారికి అలవాటుగా మారింది. వారికి నిజంగా రాష్ట్రంపై ప్రేమ ఉంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటా, ఉపాధి హామీ నిధులు తీసుకురావాలి. మేకెదాటు, మహదాయి సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలి" అని సవాల్ విసిరారు. మద్దూరులో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన రాళ్ల దాడి ఘటన గురించి విలేకరులు ప్రశ్నించగా, తాను రాష్ట్రం బయట ఉన్నందున పూర్తి వివరాలు తెలియవని, సమాచారం లేకుండా స్పందించనని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ సైల్ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం కాంగ్రెస్ నేతలను ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని ఆరోపించారు. 2010 నుంచి విచారణలో ఉన్న కేసులో ఇప్పుడు అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

డీకే వ్యాఖ్యలకు అశోక కౌంటర్

డీకే శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నేతలకు ఐదేళ్లు ఏ పనీ లేదు. ఇప్పుడు కర్ణాటకలో వాళ్లు అధికారంలో ఉండేది మరో రెండేళ్లే. వాళ్లు ఎన్ని ప్రకటనలైనా చేసుకోనివ్వండి. రెండేళ్ల తర్వాత బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం వస్తుంది, అప్పుడు కాంగ్రెస్ నేతలకు మేమే పని చెబుతాం" అంటూ ఆయన ఘాటుగా బదులిచ్చారు. ఇదిలా ఉండగా, గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జీబీఏ) కింద ఏర్పడిన కొత్త మున్సిపాలిటీలకు మంత్రులను నియమించడంపై డీకే స్పందించారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, మొత్తం జిల్లా బాధ్యతలు చూడాలని, పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## తెలంగాణలో రికార్డు స్థాయికి తగ్గిన శిశు మరణాల రేటు...

హైదరాబాద్: ఆరోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక మైలురాయిని అధిగమించింది. రాష్ట్రంలో శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గి, జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. ఇటీవల విడుదలైన శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) నివేదిక-2023 ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం, జాతీయ స్థాయిలో శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు 25గా ఉండగా, తెలంగాణలో అది కేవలం 18గా నమోదైంది. తాజా నివేదిక ప్రకారం, 2013లో దేశవ్యాప్తంగా 40గా ఉన్న శిశు మరణాల రేటు, 2023 నాటికి 25కు తగ్గింది. ఇదే సమయంలో తెలంగాణలో సాధించిన ప్రగతి జాతీయ సగటును మించి ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ రేటు 44 నుంచి 28కి తగ్గితే, పట్టణ ప్రాంతాల్లో 27 నుంచి 18కి పడిపోయింది. రాష్ట్రంలో సాధించిన ఈ అద్భుత ప్రగతిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. ఈ విజయంపై 'X' (ట్విట్టర్) వేదికగా స్పందించిన హరీశ్ రావు, ఇది కేసీఆర్ దార్శనిక పాలనకు నిదర్శనమని కొనియాడారు. "2011-13లో తెలంగాణలో శిశు మరణాల రేటు 41.2గా ఉండేది. 2021-23 నాటికి అది 18కి తగ్గింది. అంటే చారిత్రాత్మకమైన 52 శాతం తగ్గుదల నమోదైంది. ఇది మాయాజాలం కాదు, కేవలం కేసీఆర్ దూరదృష్టి మాత్రమే," అని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, అమ్మ ఒడి వాహనాల వంటి పథకాల వల్లే వేలాది మంది తల్లీబిడ్డల ప్రాణాలు నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను హామీలతో మోసం చేస్తుంటే, కేసీఆర్ మాత్రం దేశం గర్వించేలా ఫలితాలు సాధించి చూపించారు. ఇదే అసలైన తెలంగాణ మోడల్," అని ఆయన తన ట్వీట్‌లో వ్యాఖ్యానించారు.

# సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్

మొదటి పేజి తరువాయి

వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన అడ్వైర్‌టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారు.

సూపర్ సిక్స్‌కు పొంతనేది..

ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా?. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా?.

ఉచితం పేరిట..

ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు.

## వైసీపీ కోరలు పీకేసినా... ఆ పాము
## విషం చిమ్ముతూనే ఉంది: నారా లోకేశ్

అమరావతి: వైసీపీ ఫేక్ వీడియోలతో విష ప్రచారానికి పాల్పడుతోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను హెచ్చరించినట్టుగా ఆయన మాటలనే వక్రీకరించి ఒక నకిలీ వీడియోను సృష్టించారని మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి మీడియా ముఖంగా మాట్లాడిన మాటలనే ఎడిట్ చేసి దుష్ప్రచారం చేయడం వైసీపీ నేతల తీరుకు నిదర్శనమని అన్నారు. కేవలం ముఖ్యమంత్రి ప్రసంగం విషయంలోనే కాకుండా యూరియా, ప్రభుత్వ పథకాలు వంటి పలు అంశాలపై కూడా వైసీపీ క్రిమినల్స్ ఫేక్ ప్రచారాలు, నకిలీ ఆందోళనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు వైసీపీ అనే విష సర్పం కోరలు పీకేశారని, అయినా ఆ పార్టీ తన బుద్ధి మార్చుకోకుండా ప్రతిక్షణం విషం కక్కుతూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోరలు పీకేసిన పాము కూడా కాటేయాలని చూస్తుందనే విధంగా వైసీపీ ప్రవర్తన ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు, ఫేక్ వీడియోల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను నిర్ధారించుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు.

# ఆ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలి

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించాలని కోరారు. మహానగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే రాజీవ్ రహదారిపై ప్యాకేజీ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అత్యవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ మార్గంలో ప్రయాణం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన మెహదీపట్నం రైతుబజార్ వద్ద పాదచారుల సౌకర్యార్థం స్కై వాక్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనికి కూడా కొంత రక్షణ భూమిని కేటాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో తెలంగాణలో కొత్తగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

చాకలి ఐలమ్మకు రేవంత్ నివాళి... అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం సర్వే చేయిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

రూ. 5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లడం లేదని, కానీ పేదల బస్తీలకు వెళ్లి కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలని కేటీఆర్ అన్నారు. ఓటరు జాబితాలో పేరు లేకుంటే చేర్చాలని సూచించారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయా అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సత్తా చాటాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి లేరని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. మాగంటి సునీత మాట్లాడుతూ, గోపినాథ్‌లాగే తనకూ కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు. గోపినాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆయన అన్నారు.

## పీపీపీ విధానంలో ఏపీలో పది కొత్త
## వైద్య కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం

అమరావతి: రాష్ట్రంలో వైద్య విద్యను అభివృద్ధి చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మొత్తం 10 కొత్త వైద్య కళాశాలల నిర్మాణం, నిర్వహణను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల వైద్య కళాశాలలకు టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు ప్రారంభించాలని స్పష్టంగా పేర్కొంది. మిగిలిన పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలల విషయంలోనూ త్వరలో చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పీపీపీ విధానాన్ని అనుసరించడం ద్వారా నిధుల సమీకరణ వేగంగా జరిగి, ప్రాజెక్టులు సమయానికి పూర్తవుతాయని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ నాలుగు కళాశాలల అభివృద్ధికి సంబంధించి కేపీఎంజీ అడ్వయిజరీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేసిన అధ్యయన నివేదికలను పరిశీలించిన ప్రత్యేక కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. తక్షణమే నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్య సేవలు %-% మౌలిక సదుపాయాల సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల వైద్య విద్యావకాశాలు విస్తరించడమే కాకుండా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల వ్యాప్తి మరింత మెరుగుపడడానికి దోహదపడుతుంది.

# ప్రజా శ్రేయస్సు కోసం ఐక్యంగా పని చేస్తాం

మొదటి పేజి తరువాయి



తల్లికి వందనం పథకాన్ని ట్రోల్ చేశారు, ఉచిత బస్సు ప్రయాణం అసాధ్యమని హేళన చేశారు. కానీ, కూటమి ప్రభుత్వం వాటన్నింటినీ సుసాధ్యం చేసి చూపించింది" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రభుత్వం, అందరి జీవితాలు మార్చే ప్రభుత్వం అని ముఖ్యమంత్రి అన్నారు. "ప్రధాని మోదీ దసరాకు కానుక ఇస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. ధరలను తగ్గిస్తున్నారు. పన్నులను తగ్గించడం వంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీని అభినందించాలి. యూనివర్సల్ హెల్త్ స్కీం తెచ్చాం. దీంతో పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయి" అని చెప్పారు. "మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు... నేనేదో పొడిచేశానని మాట్లాడుతున్నాడు" అంటూ జగన్ ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. భూమి ఇచ్చినంత మాత్రాన మెడికల్ కాలేజీ అయిపోదని... రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అని అన్నారు. ఫౌండేషన్ వేసి, రిబ్బన్ కట్ చేసి, ఏదో చేశానని చెప్పుకుంటున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రండి... మెడికల్ కాలేజీలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ఇదే సమయంలో, నేపాల్‌లో ఆందోళనల కారణంగా చిక్కుకుపోయిన 200 మంది తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చే బాధ్యతను మంత్రి నారా లోకేష్‌కు అప్పగించినట్లు సీఎం వెల్లడించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

కూటమి ఐక్యంగా పనిచేస్తుంది: పవన్ కల్యాణ్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పార్టీలు వేరైనా ప్రజా శ్రేయస్సు కోసం కూటమి ఐక్యంగా పనిచేస్తుందని అన్నారు. రాయలసీమలో కరవును పారదోలి అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు లేకుండా గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని గుర్తుచేశారు. రాయలసీమకు 200 టీఎంసీల నీటి హామీని త్వరలోనే అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రైతన్నలకు భరోసా లభించిందని, 'అన్నదాత సుఖీభవ' కింద తొలి విడత సాయం అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకాలతో మహిళలకు అండగా నిలిచారని, చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ 'రతనాల సీమ'గా మారుతోందని ఆమె అన్నారు.

రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్: చంద్రబాబు

ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు (%జష్టుఙఅఎతీుఝెఎబ%) ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో సీఎం ప్రసంగించారు. "వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా? అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారు" అని చంద్రబాబు తెలిపారు.

### ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుంది..

"తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుంది" అని చంద్రబాబు అన్నారు.

## "ఏ కన్ను చూడదన"
## సినిమా (చిత్రం) షూటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని నది అగ్రహారంలో బుధవారం "ఏ కన్ను చూడదన" చిత్రం ( సినిమా ) షూటింగ్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ల్యాప్ కొట్టి కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరమశివుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో సినిమా షూటింగ్ లు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత అన్ని రంగాలలో రాణించాన్నారు. యువతీ యువకుల్లో చదువుతోపాటు కళా రంగంలో నైపుణ్యత పొంది ఉండాలని తెలిపారు. సినిమాలు ప్రజలకు ఉపయోగపడే సందేశం ఇవ్వాలన్నారు. మంచి మెసేజ్ ను యువతకు ఆదర్శప్రాయంగా ఉండే సినిమాలను తీయాలన్నారు. భవిష్యత్తులో గొప్ప నటీనటుడిగా పేరు సంపాదించాలని కోరారు. ఈ సినిమాలో నటిస్తున్న హీరో హీరోయిన్లకు, డైరెక్టర్ ప్రొడ్యూసర్, సినిమా యూనిట్ సభ్యులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు జి.వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్స్, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ కురవ సతీష్, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు గోవిందు, అజయ్, రిజ్వాన్, నాగులు యాదవ్ , సుదర్శన్, కిరణ్, శంకర్, సంగాల నర్సింహులు, గంట రమేష్, ఆంజనేయులు , సవారన్న, పవన్ యాదవ్, వీరేష్, నాగార్జున, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో స్కాలర్షిప్ విడుదల చేయాలని భిక్షాటన



గద్వాల, లోకల్ గైడ్ :పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల శాఖ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షులు నరేష్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేయకపోవడంతో చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. పైతరగతిలకు వెళ్లాలంటే కళాశాల యజమాన్యాలు వారికి సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో ఆందోళన గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుందన్నారు. వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించక పోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు రఘువంశి, సోషల్ మీడియా ఇన్చార్జ్ సురేష్, నరేష్, మనోజ్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటపటిమ స్ఫూర్తిదాయకం
### - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ.



గద్వాల, లోకల్ గైడ్ :వీరనారి చాకలి ఐలమ్మ భూమి, భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో చూపిన పోరాటపటిమ స్ఫూర్తి దాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి,వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ భూపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ జిల్లాలో నష్టపోయిన పంటలను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



నిర్మల్ :లోకల్ గైడ్: బాసర మండలంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. దెబ్బతిన్న పంట లను పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టపరిహారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతకుముందుమంత్రి జూపల్లి కృష్ణారావు కు బాసర గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



పూల మొక్క అందించి మంత్రిని ఆత్మీయంగా స్వాగతం పలికారు.భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి లు కూడా పూల మొక్కలు అందించి మంత్రిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం పోలీసులు మంత్రికి గౌరవ వందనం సమర్పించారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఇందిరమ్మ ఇళ్లు చేపడుతుంది: ముక్క అనిల్,
### బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి : నంగునూరు, సెప్టెంబర్ 10, (లోకల్ గైడ్): ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం మోడీ నిధులు ఇస్తున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ అన్నారు. బుధవారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రధాన నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో నాలుగు కోట్ల ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు కట్టించారని చెప్పారు. అదే విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రతో ఇందిరమ్మ పేరు పెట్టారని కానీ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మోడీ ప్రభుత్వం ప్రతి ఇంటికి రూ 1.11 లక్షలు ఇస్తుంద న్నారు. దీంతో పాటు ఇంకో 15 వేల రూపాయలు ఆదా అయ్యేందుకు సిమెంటు, స్టీల్ పై జిఎస్టి తగ్గించి మేలు చేసిందన్నారు. అంటే ప్రతి పేద ఇంటికి మోదీ రూ 1.26 లక్షలు ఇస్తుందని తెలిపారు. పేద ప్రజలను ఆదుకునే పార్టీ బిజెపి అని ఆయన తెలియజేశారు

## మినీ ట్యాంక్ బండ్ పై
## 'వడ్డెర ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలి



మల్కాజిగిరి,సెప్టెంబర్ 10, ( లోకల్ గైడ్): మల్కాజిగిరిసర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై 'వడ్డెర ఓబన్న' విగ్రహం ఏర్పాటు చేయాలనివడ్డెర సంఘం నాయకులు కోరారు. బుధవారం సంఘం నాయకులు, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానాను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జి గిరిశెట్టి రాజు,మల్కాజిగిరి అధ్యక్షులు వేముల రాజు,ఓర్స్ పరుశురాం, వేముల శ్రీనివాస్.వి.బాలు,బొంతు శ్రీను, ఓర్స్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## దొరల పెత్తనాన్ని ప్రశ్నించి
## పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ.



నిర్మల్ : లోకల్ :భైంసా పట్టణం లోని విశ్రాంతి భవనం ముందర ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుదువారం చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ కుల వృత్తిని చేసుకుంటూ వ్యవసాయం చేసింది ఐలమ్మ విసునూరు దొర పెత్తనాన్ని ప్రశ్నించి పోరాడిందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర వహించారని అన్నారు. తన భర్త కుమారులు జైలు పాలైన వెనుకడుగు వేయకుండా పోరాటం చేసిందని.ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడం దొర ఎవడు అని ప్రశ్నించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఇలాంటి మహనీయుల ను కొందరు దుర్మార్గులు విచక్షణ కోల్పోయి అవమాన పరుస్తున్నారని అలాంటి వారిపై చట్టం తగు చర్యలు తీసుకోవాలని విగ్రహలకు ప్రభుత్వం పూర్తి స్థాయి లో రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు సుంకేట శ్రీనివాస్, సాయినాథ్, గడ్డం భూమన్న, బాబు దళిత సేన నాయకులు యశ్వంత్ బన్సోడే, రాజు, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వారి విందు మర్యాద..
## మొదటి బ్రాంచ్ ప్రారంభం....



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :మాదాపూర్ గోదావరి వారి విందు మర్యాద మొదటి బ్రాంచ్ మాదాపూర్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో బుధవారం రోజున ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా పీ. ఏ సీ.చైర్మన్ ఆర్కెపూడి గాంధీ, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోదావరి వారి విందు మర్యాద మేనేజర్ డైరెక్టర్ సత్య వరప్రసాద్ ఉంద్రు , విక్రమ్ బొడిగే వారు మాట్లాడుతూ.. తెలంగాణ లోని ఆంధ్ర స్టైల్ రుచులను పరిచయం చేసే గోదావరి పులావ్, ఆంధ్రా బిర్యానీ, చైనీస్ పోర్ 4 ఏ ఎమ్ బిర్యాని లతో బోజన ప్రియులను ఆకర్షించే రుచి కరమైన తెలంగాణలో ఆంధ్ర స్టైల్ రుచులు అందించే మా గోదావరి విందు మర్యాద ను సందర్శించి రుచికరమైన ఆహారంను ఆరగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ తో పాటు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, నూకల ప్రేమ్ యాదవ్, హరి తదితరులు పాల్గొన్నారు..



## బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి.



నిర్మల్ : లోకల్ గైడ్ :బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తర్వాత ఆయన మహంకాళి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. అనంతరం మంత్రి జూపల్లి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.190 కోట్ల వ్యయంతో బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో చర్చించి బాసర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాసరను ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలతో సమన్వయం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజనా దేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి ఖో ఖో జట్టుకు ఎంపికైన బచ్పన్ స్కూల్ విద్యార్థులు



యాదాద్రి జిల్లా , సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్)భువనగిరి పట్టణ కేంద్రంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో అండర్ 14 విద్యార్థుల మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బచ్పన్ స్కూల్ విద్యార్థులు ఖో ఖో జట్టులో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనారు .పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు ఏ దీక్షిత ,శివాని, ఎండి సిఫా,హరీమ్, డి కుశాల్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల బచ్పన్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి, ప్రిన్సిపల్ బి జోసెఫ్ ,పిఈటి పొన్నాల హరికృష్ణ లు విద్యార్థులను అభినందించారు .ఈ సందర్భంగా చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఆటల యందు కూడా శ్రద్ధ చూపుతున్నామని, విద్యార్థులు చదువులతోపాటు ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

## యూరియా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి .ఏడిఏ



తుర్కపల్లి, సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్)రైతులు యూరియా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ శాంతి నిర్మల అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలోని రైతు వేదికలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంధ మల్ల, వీరారెడ్డిపల్లి రెండు సెక్టార్ల రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుర్కపల్లి పిఎసిఎస్ కు దూరంగా ఉన్న గ్రామ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీరారెడ్డిపల్లిలో విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో 220 యూరియా బస్తాలను అందుబాటులో ఉంచినట్లు ప్రతిరోజు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెండు ఎకరాలకు ఒక్క బస్తా చొప్పున పంపిణీ చేస్తామని, రైతులు ఇబ్బందులకు గురికా వద్దని, రైతులకు సరిపడే యూరియా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఈఓ తిరుమలరావు, పిఎసిఎస్ సీఈవో నారా రమేష్, బోరెడ్డి జనార్ధన్, రైతులు పాల్గొన్నారు.

## మన బస్తీ బాట అంటు ప్రజాసమస్యలా పై
## పోరెత్తిన మారబోయిన రవి యాదవ్.






లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి అండర్ పాస్ బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు,అక్కడినుండి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పనితీరు బాగాలేదని చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి సమస్య పూర్తి పరిష్కారం కావాలని కోరారు, మున్సిపాలిటీ వాళ్లు పాటించుకోవట్లేరు, ప్రభుత్వం పాటించుకోవట్లే, మరి మా బతుకులకి విలువ లేదా అని ఆవేదన పడుతున్నారు పాపిరెడ్డి ప్రజలు, కెసిఆర్ తెచ్చిన పదేండ్ల పాలనలో చేసిన రోడ్డులో ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి కాంగ్రెస్ చేసింది అని చెప్పుకొచ్చారు, బి ఆర్ ఎస్ వాళ్లు వచ్చి ఫోటోలు దిగి ఫోతున్నారు అని అన్నారు మరి ఇపుడు కనులకి కనిపిస్తలేదా అని కార్పొరేటర్ ని ఎమ్మెల్యే గాంధీని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, స్వామీనాథ్,వెంకటరెడ్డి, చారీ, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్,గడ్డం శ్రీనివాస్,సురేష్ యాదవ్,గడ్డం మహేష్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, రవి, మజీద్, వెంకటేష్,నర్సింహా, రామదేవి, స్వరూప, శశికల, దివ్య, నిరూప, అనిత, రాజేశ్వరి,ఆశ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో రూ.5.75 కోట్ల వ్యయంతో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం.
### శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు.



నిర్మల్ : లోకల్ గైడ్ : బాసరలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్తో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు.సుమారు రూ.5.75 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించనున్నట్టు మంత్రి తెలిపారు. ఆసుపత్రి పూర్తయితే బాసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మంత్రి జూపల్లి భారీ వర్షాల వల్ల బాసర పరిసరాల్లో నష్టపోయిన పంట చేనులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట వివరాలు, పెట్టుబడి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు తప్పక నష్టపరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వివరాలు, నివేదికలు త్వరితగతిన అందజేయాలనీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డీఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు



# టియుడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల వైద్య శిబిరానికి విశేష స్పందన

సమాజానికి సేవ చేసే జర్నలిస్టుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

జర్నలిస్టులకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా ఓపి, ఔషధాల్లో 40 శాతం రాయితీ కల్పించాలి

ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రిలో జర్నలిస్టుల వైద్య సేవలకు ప్రత్యేక పిఆర్ఓ ఏర్పాటు చేయాలి

టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్షులు విజయకుమార్, జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్








నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :సమాజానికి సేవ చేసే జర్నలిస్టులకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీ నేత్ర సనత్ నగర్ వారి సహకారంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో బుధవారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ కుమార్ రావు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమార్,సురేష్ కుమార్, జాతీయ నాయకులు సుదర్శన్ రెడ్డిరాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కంచర్ల శ్యామ్ సుందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతాయుతమైనదని, ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు.మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన ఐజేయూ యూనియన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ముఖ్యంగా గుండె కు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు.శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలు ఇవ్వాలని తెలిపారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు తనకు మధ్య వారధిలా పని చేస్తు అనునిత్యం వార్తల సేకరణ లో ఉండే జర్నలిస్ట్?లు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్త వాహించాలని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లే జర్నలిస్టులకు ప్రత్యేక ఒపీని ఏర్పాటు చేయడానికి డాక్టర్లతో మాట్లాడుతానని ఆయన తెలిపారు.అంతకుముందు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ జర్నలిస్టులందరికీ ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ లను ఉపయోగించడానికి హెల్మెట్ లను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ....జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని,దానికి పరీక్షలు అవసరమన్నారు.ఈసీజీ, టు డీ ఇకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు.ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు.యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.తాము కూడా పోలీస్ పోలీస్ సిబ్బందికి అమ్రాబాద్ లో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ హెల్త్ క్యాంపులు జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని ఎస్పీ తెలిపారు.నాగర్ కర్నూల్ జర్నలిస్టులకు తనకు మంచి అనుబంధ ఉందని వారి కార్యక్రమాలకు విరివిగా హాజరవుతున్నానని,జర్నలిస్టులు మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని జర్నలిస్టు సంఘాల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ రావు మాట్లాడుతూ...ప్రజల శ్రేయస్సుకు అహర్నిశలు కష్టపడే జర్నలిస్టులు, వారి కుటుంబ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.ఇలాంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ చొరవతోని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నందుకు చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు.జర్నలిస్టు నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు.టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అని, జర్నలిస్టులందరూ ఆరోగ్యంగా ఉంటూ సమాజానికి ఆరోగ్యకరమైన వార్తల అందించాలని సూచించారు. ఒకప్పటి జర్నలిజానికి,నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు.జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నాగర్ కర్నూల్ లో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.సోషల్ మీడియా ప్రాబల్యం ఎక్కువైందని నిజా నిజాలు తెలియకుండా వార్తలను వ్యాప్తి చేస్తున్నారన్నారు. జర్నలిజం నైతిక విలువలను కాపాడుకునేందుకు ఇదివరకే జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు.జర్నలిస్టులకు ప్రతి మూడు, నాలుగు మాసాలకు ఒకసారి వైద్య శిబిరాల ఏర్పాటుతోపాటు, క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టులందరికీ హెల్మెట్లను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేని కోరారు.అంతకుముందు జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ మాట్లాడుతూ....ఆరోగ్య శిబిరానికి మంచి స్పందన లభించిందని, దాదాపుగా 400 మంది పాత్రికేయులు తమ కుటుంబాలతో హాజరయ్యి వైద్య శిబిరంలో సేవలను వినియోగించుకున్నారని తెలిపారు.జిల్లాలో పాత్రికేయులకు ఇలాంటి కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం జరిగిందని, అందుకు కృషి చేసిన రాష్ట్ర తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలికి, జిల్లా కార్యదర్శి మధు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టుల ఓపి చికిత్సకు ప్రత్యేక పిఆర్ఓ ను ఏర్పాటు చేయాలని,జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపి ఉచితం తోపాటు మెడికల్ షాపుల్లో ఔషధాలు, టెస్టులకు 40 శాతం రాయితీ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే ను కోరారు. జిల్లా వైద్యాధికారి రవి నాయక్ మాట్లాడుతూ....జర్నలిస్టులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని,జర్నలిస్టుల ఆరోగ్య సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ కృత నిక్షయంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. శిబిరంలో మొత్తం 500 జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు.శిబిరానికి సహకరించిన మలక్ పేట్ యశోద ఆస్పత్రి,జయ కృష్ణ హాస్పిటల్, గ్యాస్ట్రో అండ్ లివర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,శ్రీ నేత్రాలయ హాస్పిటల్ యాజమాన్యాలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### యశోద ఆసుపత్రి వైద్య బృందం వైద్యురాలు డాక్టర్ శ్వేత మాట్లాడుతూ...

జర్నలిస్టులు తమ వృత్తి నిర్వహణతో పాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ప్రతినిత్యం బీపీ షుగర్ వంటి టెస్టులను ఎప్పుడూ చేయించుకుంటూ ఉండాలని ఆమె సూచించారు. నేటి శిబిరానికి వచ్చిన జర్నలిస్టులకు వైద్యురాళ్ళు అంతకుముందు నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ టుడీ మరియు ఈసీజీ పరీక్ష శిబిరాలను ప్రారంభించారు.యశోద ఆసుపత్రి మలక్పేట్ వారు అందించిన సేవలు:బిపి, షుగర్, ఈ సి జి, టుడి ఎకో, అల్ట్రా సౌండ్, బోన్ డెన్సి టీ, సేవలందించిన డాక్టర్లు: డాక్టర్ రఫీ, డాక్టర్ మనోజ్ఞ, డాక్టర్ అఖిల్, డాక్టర్ సాయి దుర్గ, డాక్టర్ శ్వేత, కార్డియాలజీ టెక్నీషియన్ ఉమా,బొన్డేన్సీ టెక్నీషియన్ ఐశ్వర్య, ఐ చెకప్ చంద్రశేఖర్, కోఆర్డినేటర్ శ్రీధర్ లు వైద్య సేవలు అందించారు.జయ కృష్ణ హాస్పిటల్ నాగర్ కర్నూల్ వారు డాక్టర్ దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ మెడికల్ కిట్టును అందజేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే ఐజేయూ జాతీయ నాయకులు సుదర్శన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పి వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల శ్యాంసుందర్,నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి,నాయకులు కందికొండ మోహన్,కొండ కింది మాధవరెడ్డి,హకిం కిషోర్, వెంకటస్వామి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, అచ్చంపేట తాలూకా అధ్యక్షుడు సాయిబాబు, కల్వకుర్తి తాలూకా కార్యదర్శి శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ మల్లేష్,శ్రీశైలం,జయప్రసాద్, డాక్టర్ సలీం, డాక్టర్ దిలీప్ రెడ్డి, యశోద ఆసుపత్రి ఓ ఆర్డినేటర్ శ్రీధర్, రవీందర్ రెడ్డి,శ్రీను బాబు,స్ఫూర్తి ఓ కేసిన జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాపై రైతుల గందరగోళం.

- అవగాహన కల్పించని వ్యవసాయ అధికారులు.

- నానో యూరియా అవగాహన లేక అయోమయంలో రైతులు.

- మౌనం వాయిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు.




లోకల్ గైడ్/ తాండూర్:సాంప్రదాయ యూరియా (నత్రజని) కి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడొచ్చానే అవగాహన లేక, పెద్దేముల్ మండలంలోని రైతులు గందరగోళానికి గురి అవుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు...రైతులకు నానో యూరియా గురించి తగిన సమాచారం ఇవ్వకపోవడం,వాడే విధానం, మోతాదు, ప్రయోజనాలపై సరైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం ఇందుకు కారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నానో యూరియా వాడకం తెలియక చాలామంది రైతులు ప్రస్తుతం వాడుకలో ఉన్న యూరియా (నత్రజని) సంచుల కోసం వ్యవసాయ సహకార సంఘాల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు కాలక్షేపం చేస్తూ సమయం వృధా చేసుకుంటున్నారు. అయితే,రైతులకు నానో యూరియాను అందించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వాయిస్తున్నారని, ఇప్పటివరకు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. నానో యూరియా వాడకం, మోతాదు,సమయంపై సరియైన సమాచారం లేక గందరగోళంలో ఉన్నట్లు మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు తెలిపారు. కొందరు రైతులు మోతాదుకు మించి వాడకం వలన పంట నష్టపోతున్నట్లు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, రైతులకు అవగాహన కల్పించడం వ్యవసాయ అధికారుల ప్రథమ కర్తవ్యంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సమావేశాలు, డెమో ప్రోగ్రాంలు కనుమరుగయ్యాయి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం రైతుల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, పంట దిగుబడి పెంచడం అయితే క్షేత్రస్థాయిలో అలాంటి ప్రయోజనాలు రైతులకు అందడం లేదని మండలంలోని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో నానో యూరియా అంటే ఏమిటి అది ఏ విధంగా వాడలో అధికారులు ఇప్పటివరకు సరైన అవగాహన కల్పించ లేదు. ఫలితంగా, రైతులు తప్పుడు మోతాదులో వాడి పంటలకు నష్టం కలుగుతుందనే భయంతో ఉన్నారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో, రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించి, నానో యూరియా వాడకం పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## పాము కాటుకు రైతు మృతి.



- పనులు ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో ప్రమాదం.

- పెద్దేముల్ మండలంలో ఘటన.

లోకల్ గైడ్/ తాండూర్: పాము కాటుకు ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పెద్దేముల్ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని జయరాం తాండ(ఐ )గ్రామానికి చెందిన పాండు నాయక్ అని రైతు ఎప్పటి లాగానే తన పొలం పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో,రోడ్డుపై పాము కాటు వేసినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో, పాండు నాయక్ ను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు తాండూర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు వెల్లడించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరైనట్లు తెలిపారు. మృతుడు పాండు నాయక్ కు ఐదుగురు సంతానం.అందులో ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుళ్లు, భార్య ఉన్నట్లు స్పష్టం చేశారు. పాండు నాయక్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ క్రమంలో ఆయన మృతదేహానికి పలువురు నివాళులర్పించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## బాసర ఆర్జీయూకేటీ అభివృద్ధికి చర్యలు

మంత్రి జూపల్లి విద్యార్థులకు అన్ని విభాగాల్లోనూ నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు కృషి.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : బాసర ట్రిపుల్ ఐటిని (ఆర్జీయూకేటీ) మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం బాసర పర్యటనలో భాగంగా మంత్రి క్యాంపస్‌ను సందర్శించి, సుమారు రూ.1.7 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వాలన్నారు. భరతనాట్యం, కూచిపూడి, సంగీతం, సాహిత్యం వంటి విభాగాల్లోనూ విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలకు సానుకూలంగా స్పందించిన మంత్రి, పరిష్కరించగలిగిన వాటిని వెంటనే చర్యలు తీసుకుంటానని, మిగతావి సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.



### సమస్యలు సహజం.. అధిగమించాలి.

నేటి యువత చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి. జీవితంలో ఒడిదొడుకులు సహజమని, విఫలమైతే ఆగిపోవడం కాదు.. మళ్లీ లేచి నిలబడాలంటూ విద్యార్థులను ప్రేరేపించారు. మొబైల్ ఫోన్లలో మునిగితేలుతూ విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. పండగలు, ఆటపాటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు.బాసర ట్రిపుల్ ఐటి సాంస్కృతిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.1 కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులతో భోజనం చేసి, కొత్త యూని ఫామ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విభాగాల్లోనూ నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు అగ్రగామి సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు



## మన బస్తీ బాట అంటు ప్రజాసమస్యలపై

-గొంతెత్తిన మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్ వద్ద నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ, బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు, యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఉదయం తారానగర్‌లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు, పురుషులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రజాసమస్యలు



తొలగించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర కొనసాగించారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. ప్రభుత్వం, మున్సిపాలిటీ రెండూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ పనితీరు సంతృప్తికరంగా లేదు. సమస్యకు పూర్తి పరిష్కారం కావాలి. మా బతుకులకు విలువ లేదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, కేసీఆర్ పాలనలో వేసిన రహదారులు ఇప్పుడు కాంగ్రెస్ శంకుస్థాపన చేసి తమవి అని చెప్పు కుంటున్నారు. బీఆర్ఎస్ నాయకులు వచ్చి ఫోటోలు దిగుతారు కానీ సమస్యల పరిష్కారం కనిపించడం లేదు. మరి కనీసం ఇప్పుడు కనులకి కనిపించడంలేదా? అని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గాంధీని, కార్పొరేటర్‌ను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, స్వామీనాథ్, వెంకటరెడ్డి, చారీ, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గడ్డ మహేష్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, రవి, మజీద్, వెంకటేష్, నర్సింహా, రామదేవి, స్వరూప, శశికల, దివ్య, నిరూప, అనిత, రాజేశ్వరి, ఆశ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## నిలువెత్తు మానవత్వమే సినారె సాహిత్యం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలుగు సాహిత్యంలో సినారె రచనలు నిలువెత్తు మానవత్వపు సంతకమని హెచ్‌సియు తెలుగు శాఖ మాజీ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వనాథ కళాపీఠం, సిటీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల సాహిత్య సదస్సులో ఆయన మాట్లాడుతూ..అధ్యాపకుడు కవి, పరిపాలనాదక్షుడైన సినారె రచనలు తెలుగు సాహిత్య చరిత్రలో సువర్ణాధ్యాయమని అన్నారు. ఆయన రచించిన విశ్వంభర కావ్యానికి జ్ఞానపీఠ పురస్కారం లభించిందని, అది సృష్టి ఆవిర్భావం నుంచి మానవుని అన్వేషణవరకు శాస్త్రీయంగా చిత్రించిన కృతిగా గుర్తించబడిందని వివరించారు. సుమారు ఎనభై ఏళ్ల జీవనంలో సినారె ప్రతి పుట్టినరోజున ఒక పుస్తకం ఆవిష్కరించారని, ఆయన అరవై రచనలు 18 సంపుటాలుగా వెలువడినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విశ్వనాథ సత్యనారాయణ, రావూరి భరద్వాజ సాహిత్యంపై ఇతర ఆచార్యులు ప్రసంగించగా, ముఖ్య అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన వక్తలను ఘనంగా సత్కరించారు



## ఘనంగా సాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు




మహబూబ్ నగర్ జిల్లా లోకల్ గైడ్ /సెప్టెంబర్ 10:నవాబుపేట్ /వీర తెలంగాణ రైతాంగ సాధన పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం బహుజన బిడ్డల ఎట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో యన్మన్ గండ్ల గ్రామం చాకలి ఐలమ్మ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరాటే పతాక విజేతలకు అభినందనలు
## -తెలిపిన..సీఐ జగన్నాథ్, డిఐ శ్రీకర్ బాబు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ దాచేపల్లి తిరుమల ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఇన్విటేషన్ శోటోకన్ కరాటే ఛాంపియన్షిప్ – 2025 లో పతకాలు సాధించిన విద్యార్థులను ఆర్ సి పురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి. జగన్నాథ్, డిఐ శ్రీకర్ బాబు, అడ్మిన్ ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తో కలిసి అభినందించారు. ఈ పోటీలను ఎల్ కె పుణకోషి శోతోకన్ కరాటే – డో అసోసియన్ (ఏపీ) ఆధ్వర్యంలో నిర్వహించగా, క్రేజీ క్రూ శోతోకన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా క్యూస్కై, బీరంగూడ విద్యార్థులు వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. “ముఖ్య విజేతలు” బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ (బాయ్స్)సాయి అవినాష్ బ్లాక్ బెల్ట్.ఛాంపియన్ షిప్ (గర్ల్) హాసిని. “కాటా డిమాంద్రేషన్”సంజిత్, అన్విక్, సాయి హర్ష, సాయి రుత్విక్, తేజ, మోహన్, వేద సిద్ధార్థ, కృషిక్, హాసిని. ఈ తొమ్మిది మంది బంగారు పతకాలు సాధించించిన విద్యార్థులు.సాయి అవినాష్, దాత్రిక, మోనిత్, ముగ్గురికి సిల్వర్ మోడల్స్ సాధించిన విద్యార్థులు. “కుమిటీ ఫైట్” ,అన్విక్, ధాత్రిక, సాయి హర్ష, సాయి రుత్విక్, మోహన్, ఈ ఐదు గురు సిల్వర్ పథకాలు సాధించిన విద్యార్థులు.వేద సిద్ధార్థ, మోనిత్, కృషిక్, ఈ ముగ్గురు బ్రాంజ్ మోడల్ సాధించిన విద్యార్థులు.సాయి అవినాష్, సంజిత్, హాసిని అనే ముగ్గురు విద్యార్థులు బంగారు పతకం సాధించారు.“వెపన్ కాటా నుంచకు”సాయి అవినాష్, హన్విక్ బంగారు పతకం సాధించిన ఇద్దరు విద్యార్థులు. ‘ధాత్రిక’ ఒక విద్యార్థి మాత్రమే సిల్వర్ పథకం సాధించారు. ఈ విజయాల వెనుక కృషి చేసిన గురువులు జి.సంతోష్ రెడ్డి ఎస్.అనిల్ యాదవ్ లను సీఐ జగన్నాథ్, డిఐ శ్రీకర్ బాబు అభినందించారు.ఈ సందర్భంగా సీఐ జగన్నాథ్ మాట్లాడుతూ.. “కరాటే ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఎటువంటి పరిస్థితులలో నైనా స్వీయ రక్షణకు ఇది ఉపయుక్తం అవుతుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ విద్యార్థులకు ఇలాంటి శిక్షణను ప్రోత్సహించాలి అని అన్నారు.

# గీతం యూనివర్సిటీలో వైద్య శాస్త్రంపై చర్చాగోష్ఠి




పటం చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో వైద్యానికి సంబంధించిన పదార్థాలు రసాయన, జీవశాస్త్రాల పాత్ర అనే అంశంపై బుధవారం చర్చాగోష్ఠి జరిగింది. ఈ కార్యక్రమానికి ఫ్రాన్స్ రెన్నెస్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, సీఎన్ఆర్ఎస్ రీసెర్చ్ డైరెక్టర్ ఎమిరిటస్ ప్రొఫెసర్ రెనే గ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తన ప్రారంభోపన్యాసంలో పరిశోధనలో ఆవిష్కరణ, సెరెండిపిటీ (అనుకోని ఆవిష్కరణలు), ఉత్సుకత ప్రాముఖ్యతను వివరించారు. అలాగే బయోమెడికల్ పరిశోధన, మానవ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల డీబీ18 అనే కొత్త,సిఎల్ కె కినేస్ నిరోధకాన్ని ఆవిష్కరించిన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఐఐసీటీ మాజీ డైరెక్టర్, గీతం విశిష్ట ప్రొఫెసర్ డా. శ్రీవారి చంద్రశేఖర్, హైదరాబాదు విశ్వవిద్యాల యం ప్రొఫెసర్ ఎ.కె.సాహూ, సీసీఎంబీ శాస్త్రవేత్త డా. లాబన్యామోయ్ కోల్ తదితరులు ప్రత్యేక ప్రసంగాలు చేశారు. వీరు రసాయన, జీవశాస్త్రాల సమన్వయంతో నూతన పరిశోధనలు, సుస్థిర సమాజం కోసం అవసరమైన ఆవిష్కరణల ప్రాముఖ్యతను విద్యార్థులకు




వివరించారు.కార్యక్రమంలో గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డా.ఎం.రెజా, రసాయనశాస్త్ర విభాగాధిపతి డా.గౌసియా బేగం, ఫుడ్ సైన్స్ విభాగాధిపతి డా. నిహారిక తదితరులు పాల్గొని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చివరగా అతిథులకు ప్రశంసా పత్రాలు అందజేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ చర్చాగోష్ఠిలో దాదాపు 150 మంది విద్యార్థులు, 20 మంది రీసెర్చ్ స్కాలర్లు పాల్గొని ఆధునిక శాస్త్రీయ పురోగతిపై లోతైన అవగాహనను పొందారు.గీతంలో ఆత్మహత్యల నివారణ అవగాహన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (సెప్టెంబరు 10) సందర్భంగా గీతం యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యంపై విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ సంగీత ప్రదర్శనలు, గోడపత్రిక రూపకల్పన, నినాదాల తయారీ పోటీలు నిర్వహించారు. “ఆత్మహత్యపై దృక్పథాన్ని మార్చడం” అనే అంశంపై నిర్వహించిన గోడపత్రికలు విశేష ఆకర్షణగా నిలిచాయి. అలాగే ఈ కార్యక్రమంలో ఆత్మహత్యల నివారణపై డా. కున్మున్ ఆతిథ్య ఉపన్యాసం చేసి విద్యార్థులతో చర్చించారు. కార్యక్రమ నిర్వాహకులు ఈనెల 15 వరకు వారోత్సవాన్ని కొనసాగిస్తూ, విద్యార్థులలో మానసిక ఆరోగ్యంపై సానుకూల దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు.

## విద్యార్థినీ, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే -చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా ఉపాధ్యాయ పురస్కార దినోత్సవం




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ) : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసన మండలి చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారని, ధాకృష్ణన్ గారు ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్ గా కూడా పని చేశారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని గౌరవించి వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, పై చదువులకు ప్రోతహిస్తూ తల్లి తండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే బాధ్యత తీసుకుంటున్నారని అన్నారు.ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపద్యాయులుగా 207 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. సమాజంలో మార్పుకు ఉపాధ్యాయులే ముఖ్యమని, ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు.సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులని, గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం జరిగిందని, సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని, విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని అన్నారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడంలో ప్రత్యేకమైన స్థానం ఉపాధ్యాయులదేనని, మాడల్ స్కూల్స్ మరియు గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజాన్ని అందించేది కేవలం ఉపాధ్యాయులేనని, ఎదుటి వారిని గౌరవించే ప్రవర్తనను విద్యార్థులకు నేర్పించేది విద్యను బోధించే ఉపాధ్యాయులేనని, సమాజంలో పెరుగుతున్న చెడు రుగ్మతలను పారద్రోలాడనికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని, విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగడానికి ఉపాధ్యాయుని బోధనలు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమేనని, మనకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే మనందరికీ జ్ఞానం, విలువలు అబ్బినవని, మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలని, విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుందని, విద్యావేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుందని, అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులేనని శాసన మండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, దయానంద్ గుప్తా అన్నారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన 207 మంది ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక, మరియు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సుశీందర్ రావు, మండల విద్యాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మర్పల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ

అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి





వికారాబాద్ జిల్లా( లోకల్ గైడ్ తెలంగాణ )వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం రాష్ట్ర స్థాయి జనతా గ్యారేజ్‌గా మారినట్లే, మర్పల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం కూడా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే జనతా గ్యారేజ్ లా పనిచేస్తుంది” అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైతులు యూరియా కోసం కష్టపడుతుంటే వారిని పరామర్శించే నాయకులపై కేసులు పెడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. “ఇలాంటి కేసులకు భయపడేది లేదు” అని ఆయన స్పష్టం చేశారు. అలాగే, ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క కూర్చున్నారని గుర్తుచేసిన ఆయన, అప్పుడు ఉన్న బంగారు బాత్రూంలే వాడుతున్నారా?” అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై కూడా డాక్టర్ ఆనంద్ విమర్శలు గుప్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులను మరచి రాజకీయాలు మాట్లాడడం సమంజసం కాదని, నిజంగా రాజకీయాలే చేయాలనుకుంటే రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యాలయం కేవలం పార్టీ కార్యక్రమాలకే కాకుండా ప్రజల అవసరాల కోసం కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చేయాల్సిన పనులు, ఆన్లైన్ సేవలను ఉచితంగా అందించే కేంద్రంగా పార్టీ కార్యాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రతిరోజు ఒక నాయకుడు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. తరువాత డాక్టర్ మెతుకు ఆనంద్, మర్పల్లి మండల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్ వికారాబాద్ జిల్లా పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ వికారాబాద్ వికారాబాద్ మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి కోటిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, బంటారం మండల అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, మాజీ సీఎం కేసీఆర్ పాటలకు నృత్యాలు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం

-మంత్రి తుమ్మలను కలిసిన జెసిహెచ్ఎస్ఎల్ పాలకవర్గం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జర్నలిస్టుల ఇళ్ల సమస్యల పరిష్కారం కోసం ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (జెసిహెచ్ఎస్ఎల్) పాలకవర్గం, వ్యవసాయ- సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసింది. సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు నేతృత్వంలో ఉపాధ్యక్షుడు ఎం.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రవీంద్ర బాబు, కోశాధికారి భీమగాని మహేశ్వర్ గౌడ్, డైరెక్టర్ కమలాకరాచార్య మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. 1964లో ఏర్పడిన జెసిహెచ్ఎస్ఎల్ ఇప్పటివరకూ మూడు కాలనీలను ఏర్పాటు చేసి వందలాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, మరో కాలనీ కోసం 30 ఏళ్లుగా వెయ్యిమంది నాన్ అలాటిస్ జర్నలిస్టులు ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. జనరల్ బాడీ తీర్మానం మేరకు, సొసైటీ నిధులు, సభ్యుల సహకారంతో కొత్త స్థలం కొనుగోలు చేయడానికి కోఆపరేటివ్ విభాగం నుంచి అనుమతి ఇవ్వాలని మంత్రిని కోరారు. జర్నలిస్టులకు న్యాయం జరుగేలా చర్యలు తీసుకుంటామని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ఇక గోపనపల్లి, జూబిలీహిల్స్ జర్నలిస్టు కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కూడా సొసైటీ ప్రతినిధులు మంత్రికి వివరించారు. గోపనపల్లి ఫేజ్ - 3లో తాగునీరు, డ్రైనేజీ కొత్త వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు మేనేజింగ్ కమిటీ ఇటీవల తీర్మానం చేసిన విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

## అత్యవసర వైద్యం కోసం 2.5 లక్షల ఎల్‌ఓసి అందచేత లబ్ధి దారునికి అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి మహమ్మద్ గౌస్ పాషా కిడ్నీల వ్యాదితో బాధపడుతూ ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా,వారి సిఫారసు ద్వారా మెరుగైన చికిత్స కోసం నిమ్మిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన రూ.2,50,000/-విలువ గల ఎల్ఓసి ని లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట కాంటెస్టెడ్ ఎంపిటిసి శేరి శ్రీనివాస్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్,భషీర్,సుధీర్,నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి ఐ సడక్ మేనేజర్ ఇబ్రహీం కు వినతి పత్రం

### వినతి పత్రం అందజేసిన కడియాల కుంట తండా గ్రామ పెద్దలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామపంచాయతీ కీ అభివృద్ధిలో సహకరించాలని జిఎంఆర్ టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీం కు వినతి పత్రం అందించడం జరిగింది. గ్రామపంచాయతీలో అత్యవసర మైన కంప్యూటర్ మరియు ప్రింటర్ ను ఏర్పాటు చేయాలని చిన్న అవసరాలు ఉన్న షాద్ నగర్ వెళ్లడం జరుగుతుందని కావున కంప్యూటర్ మరియు ప్రింటర్ ఏర్పాటు చెయ్యాలని దీంతో గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు తండా ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని అదేవిధంగా హైమోస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మరియు గ్రామపంచాయతీ ప్రజల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఐ సడక్ మేనేజర్ ఇబ్రహీం కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్, తావ్సింగ్, శంకర్, రెడ్యా, సేవ్య,రవి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ

### బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## భూమికోసం..భుక్తి కోసం వంటరి పోరాటం.

- ఐలమ్మ పోరాటం అందరికీ ఆదర్శం.
- తాండూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి.
- చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన మున్సిపల్ సిబ్బంది.



లోకల్ గైడ్/ తాండూర్: భూమికోసం..భుక్తి కోసం.. విముక్తి కోసం.. పేదల కోసం ఒంటరిగా పోరాడిన సాహస వనిత, బడుగు వర్గాల వీర యోధురాలు చాకలి ఐలమ్మ అని తాండూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని, మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించార.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యాదగిరి మాట్లాడుతూ.... 1939 నుంచి 1948 వరకు జరిగిన సాయుధ పోరాటంలో ఐలమ్మ పోరాటం ఒక చరిత్ర సృష్టించిందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర చాలా కీలకమని ప్రశంసించారు.పన్నుల పేరిట తాను పండించిన పంటను కోసుకునేందుకు వచ్చిన దొరలను, చేతికి అందిన ఆయుధాలతో తరిమికొట్టిన ఘనత ఆమెదని ప్రశంసించారు. మహిళలకే కాదు, ప్రతి ఒక్కరికి ఆమె పోరాటం ఆదర్శమని అన్నారు.అంతేకాక అనిర్వచనీయమైన పోరాట తత్వానికి చాకలి ఐలమ్మ ఒక దిక్సూచి అని అన్నారు. ఆమె పోరాటం, ధైర్య సాహసాలు నేటి మహిళలకు ఆదర్శం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆమె మార్గంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, ఏఈ ఖాజా హుస్సేన్, టీఎంసీ రాజేంద్ర ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఉమేష్, జూనియర్ అసిస్టెంట్లు, వాడు ఆఫీసర్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కమిషనర్ ఆరా.

- పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు.
- అభివృద్ధి పనుల్లో వేగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి.
- డిఈ, ఏఈలను ఆదేశించిన కమిషనర్ యాదగిరి.
- మున్సిపల్ సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి తాండూర్ పట్టణంలో సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో,స్థానికలతో మాట్లాడి, ప్రజా సమస్యలపై ఆరా తీశారు.బసవన్న కట్ట సమీపంలో ఉన్న పాత కూరగాయ మార్కెట్లో పర్యటించి, అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల అటెండెంట్ ను స్వయంగా పరిశీలించి, తగు సూచనలు చేశారు.ఈ క్రమంలో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ డి ఈ, ఏఈలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టణంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కావలసిన ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు.గ్రీన్ బడ్జెట్ కింద నర్సరీలు పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా,మార్నింగ్ వాక్ లో అధికారులు అందరూ ఉండాలని కమిషనర్ ఆదేశించారు.కాగా పట్టణంలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు, తాండూర్ పట్టణంలోని “సవరమ్మ గుడి” వద్ద మురుగు కాలువ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ తో కలిసి చేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, డి ఈ ఈ మణిపాల్, ఏ ఈ కాజా హుస్సేన్, ఉదయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్ కుమార్,వెంకటయ్య, టౌన్ ప్లానింగ్ అధికారిని ప్రియా, అకౌంట్ విభాగం అధికారులు శివకుమార్, వాణి తదితరులు పాల్గొన్నారు



# ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత




గద్వాల, లోకల్ గైడ్ :పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత అన్నారు. బుధవారం తమ ఛాంబర్ లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్ తో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించ బడతాయన్నారు. సెప్టెంబర్ 13న శనివారం, గద్వాలలోని న్యాయస్థాన ప్రాంగణంలో లోక్‌అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ పద్దతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే, చెల్లించిన కోర్టు రుసుము కోర్టు ఫీజు తిరిగి చెల్లించ బడుతుందని పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు. రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. గతంలో 8195 కేసులు పరిష్కరించి మన జిల్లా రాష్ట్రంలో 11వ స్థానంలో నిలిచిందని తెలిపారు.లోక్ అదాలత్ ప్రతి రోజూ అందుబాటులో ఉంటుందని, ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంప్రదించవచ్చని, అథారిటీ వారు ఉచిత న్యాయవాదిని అందించి, పూర్తిగా ఉచితంగా సమస్య పరిష్కారానికి తగిన న్యాయ సహాయం కల్పిస్తారని తెలిపారు. జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా,సంతోషంగా జీవించాలని ఆమె కోరారు.

## బీసీలను చట్టసభల్లోకి పంపించడమే లక్ష్యంగా పెట్టబడ్డ ఏకైక పార్టీ బీ ఎస్ పీ

### బీ ఎస్ పీలో చేరిన రాచూరి వెంకట్ యాదవ్

### బీ ఎస్ పీ అధికారంలోకి రావడం ద్వారానే బహుజనుల అభివృద్ధి సామాజిక న్యాయం జరుగుతుంది బీ ఎస్ పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణ కేంద్రంలో ఉన్న బీ ఎస్ పీ నియోజకవర్గ కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షుడు కొండా చరణ్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని మనుబోతుల చెరువు గ్రామానికి చెందిన రాసూరి వెంకట యాదవ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండా చరణ్ పార్టీ కండువా కప్పి వెంకట యాదవ్ ని సాదరంగ పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ వెంకట్ యాదవ్ బహుజన్ సమాజ్ పార్టీలోకి రావడం, ఆయన చైతన్యానికి నిదర్శనమని అన్నారు. వెంకట్ యాదవ్ నాయకత్వంలో బహుజన సమాజ్ పార్టీ ఎంతో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీ ప్రజల ఐక్యతకు వెంకట్ యాదవ్ నియామకంతో దోహక పడుతుందని తెలిపారు. వెంకట్ యాదవ్ కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ నిరంతరం అండగా ఉంటుందని, వెంకట్ యాదవ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, వెంకట్ యాదవ్ నాయకత్వాన్ని బలపరచాని బహుజన్ సమాజ్ పార్టీని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. నూతనంగా భద్రాచలం పట్టణ బీఎస్పీ అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న రాసూరి వెంకట యాదవ్ మాట్లాడుతూ పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం బహుజనుల ఐక్యత కోసం, బహుజనుల రాజ్యాధికారం కోసం నిరంతరం పాటు పడతానని, భద్రాచలం పట్టణ అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు. బెహన్జి మాయావతి ఆదేశాల మేరకు ఉక్కు క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ఎవరికి ఎంతో... వారికంత వాటా... దక్కాలని, సర్వజన హితాయా.... సర్వజన సుఖాయా.. అనే నినాదంతో ముందుకు వెళు తున్న బీఎస్పీ నీ ఆదరించాలని, తద్వారా సమాజంలో సమానత్వం నెలకొల్పే దానికోసం ప్రజలు తమవంతు కృషి చేయాలని కోరారు.

## రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ మార్చాలి

### అయ్యవారిపల్లి చించోడు గ్రామస్తులు ఫరూక్నగర్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్: తమ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతల పెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని కోరుతూ ఫరూక్నగర్ తహసీల్దార్ కు మండల పరిధిలోని చించోడు అయ్యవారిపల్లి గ్రామ స్తులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి సిపిఎం పార్టీ షాద్నగర్ కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ మరియు రైతులు మాట్లాడుతూ గతంలో 472 సర్వే నంబర్లు సర్వే జరిగింది పాత పద్ధతి ప్రకారం అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు అదికాకుండా ప్రస్తుతం కొత్తగా సర్వే నంబర్ 486. నుంచి.499. వరకు మరియు 504..689 వరకు తమ గ్రామాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రకటించారని, కానీ నేడు వ్యవసాయ పొలాల మీదుగా రహ దారి నిర్మాణం చేపట్టాలని సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామంలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఉన్నారని, 300 మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి మార్పింగ్ పాత పద్ధతి ప్రకారం చేసి రైతులకు అన్యాయం జరగకుండా చేయాలి 300 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారు ఎకరాల భూమిని విత్తనాలు ద్వారా రైతులు భూమిని ఒకరికి ఒక ఎకరం భూమి కూడా లేదని, అలాంటప్పుడు తమ గ్రామం మీదుగా రహదారిని ఎలా వేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే మార్పు చేయాలని కోరారు. తమ సమస్యలను వెంటనే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ చిన్న రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి . వెంకటయ్య. చంద్రకాంత్. రజనీకాంత్. ఎం సత్యం. పి సాయన్న. పూజారి సత్తయ్య మమత. .భీమారం లక్ష్మయ్య. నగేష్. శ్రీధర్ నాయక్. సూర్య నాయక్. భాస్కర్ నాయక్. తదితరులు పనులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండలకేంద్రంలో బుధవారం వీరనారీమణి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయకుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. సమాజానికి ఆమె అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ ఐ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్ర అరాచక పాలనను తరిమికొడదాం బీజేపీ నేతలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్ పట్టణంలోని ఏబి కంప్లెక్స్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ యువనాయకులు ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య, టౌన్ కార్యదర్శి రాజేష్ నాయక్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం నిజాం, రజాకారులు, జమీందారులు, దొరలపై నడుం బిగించి పోరాడిన విరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కొనసాగుతున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా నిలబడి, బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం, మల్లేష్, అంజి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా, ఆధునికంగా అత్తాపూర్ ధోబి ఘాట్

### రజకులకు ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేస్తాం -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### :చాకలి ఐలమ్మ అందరికీ స్ఫూర్తి -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): అత్తాపూర్ తాళ్లకుంట ధోబి ఘాట్ ను ఆధునిక హంగులతో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



సందర్భంగా శ్రీరామ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మితమైన రజక భవన్ ను బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కొండమీది నర్సింగ్ రావు అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తాళ్లకుంట ఒడ్డున రజకులకు ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల భూమి పూర్తిగా రజకుల ప్రయోజనాల కోసమే ఉపయోగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెద్ద తాళ్లకుంట ను వదిలేసి మిగిలిన రెండు ఎకరాల స్థలంలో రజకులంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడానికి ఆధునిక తరహా సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. సామాజికంగా , ఆర్థికంగా అణగారిన రజకులు ఒకవైపు ప్రభుత్వ సహాయం పొందుతూనే మరోవైపు ఆధునిక పోకడలను అందిపుచ్చుకొని నిరంతరం శ్రమిస్తూ ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం, దొరలు, నిజాం నవాబుల బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం తెగించి పోరాడిన చాకలి ఐలమ్మ ను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . రజకులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న రాజేందర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన ప్రశంసించారు. అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ వీరనారీమని చాకలి ఐలమ్మ జీవితం సమాజంలోని అన్ని వర్గాలకు ఆదర్శమని, మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఇతర నాయకులు అధికారుల సహకారంతో 20 లక్షల రూపాయల వ్యయంతో రజక భవన్ ను నిర్మించినట్టు వివరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యేలకు నివేదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు బి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొండమీది హరినాథ్, శ్రీరామ వాషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ నాయకులు అశోక్, శంకర్, సుధాకర్, ఎర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ , శంకర్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలను సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, మొంద్రా కొమరయ్య, పెంటా రెడ్డి, సాబాదా విజయ్, సులిగ వెంకటేష్, సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

## నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామంలో బుధవారం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 20 లక్షల నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరి కావటంతో, పనులుకు శ్రీకారం చుట్టారు. మాజీ ఎంపీపీ విజయకుమార్, పంచాయత్ రాజ్ ఏ ఈ రాజకుమార్ పాల్గొని భూమి పూజ చేశారు. నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న జిల్లా పాస్టర్లతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం

గద్వాల, లోకల్ గైడ్:జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాస్టర్లతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొంటు న్నారని తెలిపారు. క్రైస్తవ సమాజ అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఈ సమావేశంలో చర్చించ బడతాయని, జిల్లాలోని పాస్టర్లు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి తెలియజేశారు.

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు శాంతి కుమార్ కు ఘన సన్మానం

### సన్మానించిన షాద్నగర్ బిజెపి యువ నాయకుడు ప్రశాంత్ ముదిరాజ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన బండారు శాంతి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయ కురుమయ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో బీజేపీని మరింత బలపరచడంలో శాంతి కుమార్ నాయకత్వం కీలకమవ్వాలని ఆయన దూరదృష్టి మార్గదర్శకత్వంలో పార్టీ మరింత శక్తివంతం కావాలని వారు అన్నారు భవిష్యత్ లో మరింత ఉన్నత చేరుకోవాలని అన్నారు.

# ప్రతి మహిళకు ఐలమ్మ ఆదర్శం.

- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్.

- బీసీ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు.



లోకల్ గైడ్/ తాండూర్: రాష్ట్రంలోని ప్రతి మహిళకు చాకలి ఐలమ్మ ఆదర్శమని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజకుమార్ పేర్కొన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని, తాండూర్ పట్టణంలో గల వివిహెచ్ఎస్ స్కూల్ సమీపంలో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ....భూ పోరాటానికి నాంది పలికిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అంతే కాకుండా,తెలంగాణ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం నిజాం, రజాకారులు, జమీందారులు, దొరలపై నడుం బిగించి పోరాడిన విరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆమెను స్ఫూర్తిగా తీసుకొవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి నాయకులు గడ్డం వెంకటేష్,బీసీ సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్, యువ నాయకులు రాము, మంతటి రాజు, చాకలి బిచ్చప్ప, ప్రభాకర్ గౌడ్, నాయి అనిల్ కుమార్, శ్రీనివాస్, విగ్నేష్, హరికృష్ణ, మల్లేష్ వివేక్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## బ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లాతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని నాగర్ కర్నూల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇన్చార్జి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి అన్నారు. బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యాదగిరి మాట్లాడుతూ.. భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమం సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీరాములు, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితా రాణి, వివిధ కుల సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నాయకులు కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1పరీక్షలు మొదటి నుంచి నిర్వహించాలి

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, దారమోని గణేష్.



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 10 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకుడు ధారమోనీ గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం నిర్వహించి నటువంటి పరీక్షలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు పత్రాలను అందచేసి సంబరాలు చేసిన రేవంత్ సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం దగ్గర పడుతున్న జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఇప్పటి వరకు మీరు ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి అని ప్రశ్నించిన దారమోని గణేష్.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్ష నిర్వహణలో ఎక్కడ పారాదర్శకతలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇష్టం వచ్చినట్టుగా పరీక్షలు నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందని, నిరుద్యోగుల సమయాన్ని వృధా చేసిందని గణేష్ ఎద్దేవా చేశారు.వెంటనే గ్రూప్ -1 పరీక్షను తిరిగి నిర్వహించి జీవో నెంబర్ 29 ని రద్దు చేసి ,సెలెక్షన్స్ లో రిజర్వేషన్ల ప్రకారం పోస్టులను ప్రకటించాలి. గత గ్రూప్ -1 పరీక్షల్లో తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని.ఈ సారి అలా జరగకుండా చూడాలని గణేష్ సూచించారు.హైకోర్టు తీర్పు అనుగుణంగా రీవాల్యుయేషన్ సరిగ్గా జరగనియెడల మళ్లీ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్ ని నిర్వహించాలని బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ పార్టీ నాయకులు సిద్ధమోని రమేష్ గౌడ్, యువజన నాయకుడు పెరుమాళ్ళ కృష్ణ, శేఖర్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

## మార్చాల గ్రామంలో ఘనంగా 40 వ వర్ధంతి వేడుకలు



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 10 (కల్వకుర్తి) కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో చాకలి ఐలమ్మ 40 వ వర్థంతి సందర్భంగా గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగ నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె ఆశయాలను మన మందరం ముందుకు తీసుకుపోవాలని, ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తాండ్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు,శ్రీను,బాలకృష్ణ, అంజి , అనిల్,రాజు,బన్నీ, పవన్, యశ్వంత్, సిద్దు,బాలయ్య, పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి లో దొంగలు హల్ చల్ డబ్బులు ఎరచూపి నగదు తో పరార్

లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 10 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని బ్యాంకులో బంగారు నగలు ఆకట్టు పెట్టి డబ్బులు తీసుకుని స్వగ్రామానికి వెళ్తుండగా గుర్తు తెలియని దుండగులు డబ్బులు ఎర చూపి బైక్ లో ఉన్న నగదును తీసుకొని పరారీ అయిన సంఘటన మంగళవారం కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది.. పోలీసుల వివరాల ప్రకారం. వంగూరు మండలం ఉల్పరకు చెందిన రెడ్డమోని రాము ఎస్బిఐ బ్యాంక్ లో బంగారం కుదవపెట్టి రూ,2,79,000 లు తీసుకొని ఇంటికి వెళ్తూ పెట్రోల్ పోసుకొనుటకు బంకుకు వెళ్లాడు. మార్గమధ్యలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ముందు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వెనకాల వస్తూ డబ్బులు క్రింద పడినవి మీ డబ్బులేనా అని ఆయనతో అన్నారు. దీంతో బైక్ ఆపి దిగి చూడగా ఒక వ్యక్తి బైక్ కవర్ లో ఉన్న డబ్బును తీసుకొని పరారీ అయినట్లు బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ



గట్టు, లోకల్ గైడ్ :హైదరాబాదులో ఓం కన్వెన్షన్ నర్సింగ్ లో ఈనెల 19, 20, 21న జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్లను గట్టు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కార్యాలయంలో నందు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరసింహ గౌడ్, పోలన్న, మల్లేష్ గౌడ్, అంజి, భరత్ కుమార్, లక్ష్మన్న, గణేశు, ఎం వీరేషు, ఎం వీరస్వామి, జగదీష్, సందీప్, తదితరు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయమైనది

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
ఘనంగా ఐలమ్మ తవర్ధంతి నివాళి..
పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )బడుగు వర్గాల బలమైన శక్తిగా, పోరాట యోధురాలుగా చాకలి ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాహసం, సేవా తత్వం, మానవీయతకు ఐలమ్మ తమ సాహసాల ద్వారా ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రజలకు సామాజిక న్యాయం దొరకడం లేదని, చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్ధ నాయకులను ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం వైపు ప్రభుత్వాలు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను తమ ప్రచార కోసం వాడుకుంది తప్ప ఆమె ఆదర్శాలను అనుసరించలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆమె మార్గంలో ఆదర్శవంతంగా ముందుకు నడిచేందుకు అంకితభావంతో ప్రయత్నిస్తుందన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును పెట్టడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు.రూ.550 కోట్లతో ఆ విశ్వవిద్యాలయాన్ని అత్యాధునికంగా తయారు చేస్తున్నారని తెలిపారు. చాకలి ఐలమ్మ అంటే కేవలం రజక కుటుంబానికి చెందిన మహిళ కాదని, భారతావని ఆణిముత్యమని, అన్ని కులాలకు, మతాలకు దైవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. రజక సంఘం చైర్మన్ రామ్ చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,అగ్గనూరు బస్వం, ఆగిర్యాల కృష్ణారెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్, చలివేంద్రం పల్లి రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి, మధురాపూర్ శ్రీనివాస్, ఆవుల శివ, పెంటయ్య, బోయ రామచంద్రయ్య, గడ్డం శ్రీనివాస్, బాలగంగాధర్, సింగారం సుదర్శన్, మహేందర్, సత్యనారాయణ, అంబటి రాజు, రాజు, రజక సంఘం నేతలు లింగారెడ్డిగూడెం అశోక్, శేఖర్, పెంటయ్య, తీగాపూర్ ఆంజనేయులు, చించోడు అనంతం, శేఖర్, నర్సింలు, జేఏసీ నేతలు జనార్దన్, కరుణాకర్, రవీంద్రనాథ్, రాము, నర్సింలు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉచిత పథకాలు ఎరవేస్తున్న పార్టీలు కాంగ్రెస్ బీజేపీ బీఆర్ఎస్

గ్రామ కమిటీలు చేసిన ఎంపికలో నిజాయితీ లేదు
బహుజనులకు రాజ్యాధికారం రాకుండా ఐక్యంగా కుట్రలు చేస్తున్న పార్టీలివే
ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన వారిని గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
బహుజనులు అభివృద్ధి చెందాలంటే బీఎస్పీకి అధికారం రావాలి



ములుగు జిల్లా,వాజేడు : లోకల్ గైడ్ :ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు బీఎస్పీ ఆధ్వర్యంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని బీ ఎస్ పీ మండల అధ్యక్షులు డిమాండ్ చేసి, మండల ప్రజలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ వాజేడు మండల అధ్యక్షులు ములకల సందీప్ మాట్లాడుతూ ఆదిపత్య కుల భావాజాలం కలిగిన కాంగ్రెస్ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ లు ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీలైన బహుజనులకు అధికారం తప్ప ఏదైనా ఇవ్వడానికి సంసిద్ధంగా ఉంటాయని, అందులో భాగంగానే ఉచిత పథకాలు ఇతరత్రా ఎన్నో ఇస్తారని అన్నారు. ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలు, మంజూరు జరిగాయని, అవి కూడా సక్రమంగా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రాలేదని, ఇందిరమ్మ ఇళ్ల నియామకంలో రాజకీయ జోక్యం అత్యధికంగా ఉందని, దానికి కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు మంజూరు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వారి పార్టీ నాయకత్వాన్ని గ్రామ కమిటీల రూపంలో నియమించిందని, గ్రామ కమిటీలు చేసిన ఎంపిక లిస్టులో నిజాయితీ లేదని అన్నారు. మొదటి ద ఫాలో ఎంపిక చేయాల్సిన అర్హత కలిగిన వారికి కనీసం 3వ దఫాలో కూడా పేరు రాలేదని, ఇది కేవలం కాంగ్రెస్ స్థానిక నాయకులు ఆడినటువంటి దుర్మార్గపు రాజకీయ వికృత క్రీడా అని మండిపడ్డారు. అక్కడక్కడ ఇందిరమ్మ ఇళ్ళను అమ్మకానికి కూడా పెట్టారని, లంచం ఇస్తేనే లిస్టులో పేరు ఎక్కిస్తామని, ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. ఉచిత పథకాలను ఎరవేసి బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీలకు రాజ్యాధికారం దక్కకుండా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఐక్యంగా కుట్రలు చేస్తున్నాయని, ఈ విషయాన్ని బహుజన ప్రజలు త్వరగా పసిగట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు జరిపే చిత్తశుద్ధి ఉన్న బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారా మాత్రమే బహుజన ప్రజల అభివృద్ధి జరుగుతుందని, సామాజిక న్యాయం దక్కుతుందని, గంటపదంగా తెలిపారు. ఎవరెంతో అన్నింటిలో వారికి అంత వాటా అనే నినాదంతో.... సర్వజన హితాయా సర్వజన సుఖాయా... అనే మహత్తర లక్ష్యంతో బీఎస్పీ ముందుకు సాగుతుందని, దేశంలో 3వ జాతీయ పార్టీగా బీఎస్పీ వర్ధిల్లుతుందని అన్నారు. వాజేడు మండల ప్రజలు, యువకులు, విద్యార్థులు, మేధావులు, ప్రముఖులు, పత్రికేయ మిత్రులు, కవులు, కళాకారులు అందరు బీఎస్పీని ఆదరించాలని, తద్వారా బీఎస్పీకి అధికారం ఇచ్చి, వాజేడు మండలం, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత : మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి




నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** :మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో మరియు విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జఠిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణలా తో పాటు, సామజిక కారణాలు దోహదం చేస్తాయి, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం, సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారు, కాబట్టి మన జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్రమత్తం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చు. మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మ బడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగింది. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముఖ్యంగా విద్యార్థులు అనవసరం అయినా ఆప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అధారిత అక్రమ రవాణా, చట్టాలు సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖా అధికారి భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రావు లత మరియు ప్రజ్వల,అసిస్టెంట్ కోఆర్డినేటర్ మిథాలి రాజ్,మరియు శ్రీలత, రాధిక, నాగర్ కర్నూల్ జిల్లా స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ పాల్గొన్నారు.

## చిన్నారి అక్షిత కు 40వేల ఆర్థిక సహాయం.....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన సొప్పరి రాజన్న కూతురు అక్షిత వీధికుక్కల దాడిలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతుందనే విషయం తెలుసుకున్న కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ వెంటనే స్పందించి చిన్నారికి సహాయం చేసారు.సహాయం చేయాలనే మంచి ఆలోచనతో సామజిక మధ్యమాలలో చిన్నారి అక్షిత కు మన వంతుగా సహాయం చేద్దాం అని ఎవరికి తోచినంత వారు చేయూత ఇవ్వాలనే ఒక సందేశంతో వెంటనే సానుకూలంగా స్పందించిన తన సన్నిహితులు ముందుకు వచ్చి ఎవరికి తోచినంత వారు సహాయం చేసిన సుమారు 40వేల రూపాయలు బాదిత చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తన పిలుపు మేరకు తన సన్నిహితులు స్పందించి అందరు ముందుకొచ్చి ఆ చిన్నారికి మన వంతు సహాయం చేసిన ఈ చిన్న సహాయం ఎంతో విలువైందని ఇలాంటి మంచి పని చేయడానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదలు తెలిపారు.ఎమ్మెల్యే సైతం అన్ని రకాలుగా సహాయం అందిస్తారని బాదితులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ నేటి సమాజానికి స్ఫూర్తి



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): భూమికోసం...భుక్తి కోసం... వెట్టి చాకిరి విముక్తి కోసం... కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేతబట్టి నాడు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జే రుద్రకుమార్ అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ రాజేందర్ నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలియ ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ నాయకులు ఎన్ జంగయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాజాల రుద్రకుమార్ హాజరైన మాట్లాడుతూ.భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, కొంగు నడుము చుట్టి చేత కొడవలి చేత పట్టి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని లా నిలిచిన చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శప్రాయురాలన్నారు. తన ఇంట్లో వెట్టి చాకిరికి రాకుండా వ్యవసాయం చేస్తుందా అనీ దొర దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి ఐలమ్మ మీద కోపంతో తన అనుచరులను పంపించి తన పంటను కొల్లగొట్టాలని చూశాడని, ఐలమ్మ మాత్రం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా కమ్యూనిస్టుల సహాయంతో వారిని తరిమికొట్టారని తెలిపారు. ఇదే తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిగా మారి ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనెల ఎగిసిపడేలా చేసిందన్నారు. బాంచన్ దొర కాల్లు మొక్కుతా అన్న బలహీనుల చేత బందుకు పట్టించిన చాకలి ఐలమ్మ గారు 1985 లో మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పిసికే భాస్కర్. ఎస్ మోహన్.సిపిఎం పార్టీ సభ్యులు సానుభూతిపరులు. శ్రీకాంత్. వెంకట్రావు. బసవరాజ్. బద్రి. రమేష్. రంజిత్. శ్యామ్. యూసుఫ్ బాయ్. రియాజ్. రాం బాయ్. రాజు. ఇమ్రాన్. జహంగీర్. శ్రీనివాస్ రెడ్డిలి. తదితరులు పాల్గొన్నారు

## తల్లి తండ్రి కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం



గద్వాల/ మల్దకల్, లోకల్ గైడ్:మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో ఇటీవల రిజర్వాయర్ లో చేపలు పట్టడానికి వెళ్లి మృతి చెందిన అదే గ్రామానికి చెందిన దుబ్బంబాయి రాముడు సంధ్యల పిల్లలకు బుధవారం గద్వాల మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో జర్నలిస్టు రామాంజనేయులు ఆధ్వర్యంలో చిన్నారులకు దాతల ద్వారా సేకరించిన 28,000 నగదు, నిత్యావసర సామాగ్రి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా రామాంజనేయులు అనేకమంది అభాగ్యులకు అండగా నిలుస్తూ వారిని ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే డీలర్ పద్మా రెడ్డి, రైస్ మిల్ శ్రీనివాసులు, ఫోటోగ్రాఫర్ శేఖర్ ఒక్కో బియ్యం ప్యాకెట్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, పద్మా రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ముకుందరావు, ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ, ఫోటోగ్రాఫర్ శేఖర్, మీనిగ ఆంజనేయులు, పాముల నాగరాజు, గోపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తిలక్ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించనున్న ఉచిత సామూహిక వివాహ మహోత్సవాలకు నిరుపేదలైన యువతీ యువకులకు ఆర్థిక సహాయం చేయటం కొరకు దాతలు ముందుకు వస్తున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.కీర్తిశేషులు రంగ వరలక్ష్మి శంకరయ్య కుమారులు రంగ జ్యోతి,రామన్న ముగ్గురు పెళ్లి జంటలకు,అదేవిధంగా రంగ లక్ష్మి సతీష్ లు సహకారంతో ముగ్గురు జంటలకు,రామకృష్ణ టెంట్ హౌస్ సోనీ 2 పెళ్లి జంటలకు,ఇన్నీలాల్ హరికిషన్ సోనీల సహకారంతో మరో 2జంటలు పెళ్లికి సహాయం చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు.ఇప్పటి వరకు పలువురు దాతలు 10మందికి పెళ్లి చేయటానికి ముందుకు వచ్చినట్లు సభ్యులు తెలిపారు.

## నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారీ- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్



ఓదెల, సెప్టెంబర్-10:- (లోకల్ గైడ్)నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి, సీతారామ స్వామి ఆలయాలను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆలయానికి సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. ఆలయంలో దర్శనం, వివిధ పూజలకు సంబంధించిన టికెట్ ఆన్ లైన్ చేయాలని అన్నారు. ఓ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రాబోయే రోజులలో భక్తులకు అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండే విధంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆలయానికి 500 మీటర్ల పరిధి వరకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. గతంలో తన హయాంలో దేవాదాయశాఖ విద్యుత్ సరఫరా మొదలగు అభివృద్ధి పనులు చేశామని ఆయన గుర్తు చేశారు.భూ సమస్యల పరిష్కారానికి చర్యలుఅనంతరం జిల్లా కలెక్టర్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని, అదే ఆవరణలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలో భూ భారతి చట్టం కింద నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల సకాలంలో విధులకు హాజరు కావాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుధీర, ఆలయ ఈఓ సదయ్య, ధర్మకర్తల మండలి ఛైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో తిరుపతి, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట చెరువును పరిశీలించిన తహసిల్దార్ కృష్ణ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగుంట చెరువును బెల్లంపల్లి తహసిల్దార్ ఎల్ కృష్ణ,ఆర్ఐ మురళి,ఇరిగేషన్ డిఈ,ఎఈ,ఇన్ స్పెక్టర్ లు తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఎర్రగుంట చెరువు గండి,ఆక్రమణకు సంబంధించి రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సర్వే నిర్వహించారు.ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ల కలిపి 14ఎకరాల భూమి ఎర్రగుంట చెరువు విస్తరించి ఉందని,ఎఫ్ టి ఎల్ లో ఉన్న రియల్ ఎస్టేట్ పోల్స్ ను తొలగిస్తామని,ఆక్రమణల తొలగింపు పనులు వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని తహసిల్దార్ తెలిపారు.అదేవిధంగా ఇటుక బస్తాలతో తాత్కాలిక గండి పూడ్చివేత పనులు జరుగుతాయని ఇరిగేషన్ అధికారులు తెలియజేశారు.ఆక్రమణలను వెంటనే తొలగించాలని సిబ్బందిని తహసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు.20రోజులలో పూర్తి నివేదిక జిల్లా పాలన అధికారి,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ లకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు మని రామ్ సింగ్,చాంద్ పాషా,అంబాల మహేందర్,గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కూలీలకు ప్రభుత్వం రూ 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

### బీ ఎస్ పీ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :మండల కేంద్రంలో ఉన్న బీ ఎస్ పీ పార్టీ కార్యాలయంలో చర్ల మండల ముఖ్య నాయకులు బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని మాట్లాడుతూ ఉంజుపల్లి సంపులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన కాకా రాంబాబు, తులసిరామ్, ఇస్సాకు అనూ, గిరిజన కూలీలకు ప్రభుత్వం రూ 25 లక్షలు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కచ్చితంగా ఇవ్వాలని జీవనోపాధితో పాటు మానసిక ధైర్యం కోసం పిల్లల భవిష్యత్తు కోసం వారి చదువుల కోసం మరింతగా ప్రభుత్వం ఈ బాధితులకు సహకరించాలని 10 ఎకరాల పట్టా భూమి ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాపాయం ఉందని తెలిసినా కూడా సంపులోకి దిగమని చెప్పడం సరైనది కాదని వాటికి సంబంధించిన విచారణ పోలీసు వారితో క్షేత్రస్థాయిలో జరిపించాలని కోరారు. బాధిత కుటుంబాలను మభ్యపెట్టి తూతు మంత్రపు సహకారం అందించి చేతులు దులుపుకునేటువంటి ప్రయత్నం చేసి గిరిజనులకు అన్యాయం చేయాలని చూస్తే బహుజన్ సమాజ్ పార్టీ ఊరుకోదని చట్టం పరిధిలో ఎంత దూరమైనా ఈ విషయమై వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చర్ల మండల బీఎస్పీ అధ్యక్షులు కొండా కౌశిక్, ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, కోశాధికారి బాషా, కార్యదర్శి గుర్రాల విజయ్, సోషల్ మీడియా ఇంచార్జి చెన్నం పవన్ చంద్రమ్మ, నక్కా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం : లోకల్ గైడ్ :జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం అర్బన్ పరిధిలోని బల్లేపల్లిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మితమవుతున్న నూతన మెడికల్ కళాశాల భవనం, మెడికల్ కళాశాల విద్యార్థుల (బాలబాలికలు), ప్రొఫెసర్ల వసతి గృహాలు, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య కళాశాలలో కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానం రోడ్డులు, ప్రహరీ గోడ, ప్రధాన రహదారిలో ఆర్చ్ ఏర్పాటును చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కళాశాల భవనం, హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. అంతకు ముందు ఖమ్మం నియోజకవర్గంకు కేటాయించిన యంగ్ ఇండియా స్కూల్ ప్రతిపాదిత స్థలంను అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ మ్యాప్ లను, నిర్దేశిత స్థలం ను మొత్తం తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 21 ఎకరాల భూమిలో 3000 మంది విద్యార్థులకు అనువైన ఆధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ పవార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### అంగన్వాడి సూపర్వైజర్ల పనితీరు పై తీవ్ర ఆగ్రహం

### సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, సెప్టెంబర్-10:-. (లోకల్ గైడ్)జిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్లు పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిబంధనల ప్రకారం పనిచేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ లను ఆదేశించారు. క్షేత్రస్థాయి తనిఖీల సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరు పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం చేస్తూ నిర్లక్ష్యంగా పనిచేస్తున్న సూపర్వైజర్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో కనీసం 15 మంది పిల్లలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలు సరిగ్గా స్టోర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో పాడైన ఆహార పదార్థాలు పిల్లలకు లేదా గర్భిణీ మహిళలకు ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారుగత 10 నెలలుగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులలో మార్పు రావడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా పనిచేయాలని ఉద్దేశం ఉంటే పెద్దపల్లి జిల్లాలో కొనసాగాలని లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని కలెక్టర్ సూపర్వైజర్లకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇకనైనా మార్పు రాని పక్షంలో సంబంధిత సూపర్ వైజర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్ల పనితీరు మెరుగు పరిచేలా సిడిపిఓ రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాల స్థితిగతులను పరిశీలిస్తే అధికారులు జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షిస్తున్నారని తెలుస్తుందని, ఈ పద్ధతి మారాలని సూపర్వైజర్ స్థాయిలో పర్యవేక్షణ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతివారం అంగన్వాడీ టీచర్ల సూపర్వైజర్ల పని తీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓ లు అలేఖ్య , పుష్ప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ




ఖమ్మం : లోకల్ గైడ్ :పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ పీ శ్రీనివాస రెడ్డి అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జీ జ్యోతి, బీసీ సంఘ నాయకులు తుపాకుల ఎల్లగొండ స్వామి, నారాయణ వరపు




శ్రీనివాసరావు, కొత్తగాండ్ల శ్రీలక్ష్మి, జక్కుల వెంకట రమణ, తంబారపు బ్రహ్మం, పరిగల కృష్ణవేణి, సటు వెంకటేశ్వర్లు, మాచర్ల యాలాద్రి నగేష్, మసనం శివరామకృష్ణ, ఎం. వెంకటప్పయ్య, బి. బాలకృష్ణ, బి. కృష్ణ, జి. వీరయ్య, జి శ్రీనివాస్, జి. యల్లేశ్వరరావు, పిండిప్రోలు రామ్మూర్తి, శివరామకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, పి. కృష్ణయ్య, మిట్టపల్లి శంకర్, గోనెల శివప్రసాద్, గోనెల రవిశంకర్, దాసరి నాగేశ్వరరావు, కె. గోవిందరావు, కె. కొండల రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణకై ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

### ఈనెల 13, 14 వ తేదీన జర్నలిస్టు కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోగలరు

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 10 (కల్వకుర్తి) కల్వకుర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టు మిత్రుల కోసం ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఈనెల 13 తేదీ ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఆమనగల్, కడ్తల్, తలకొండపల్లి,మాడుగుల మండల మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యుల కోసం ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. తేదీ 14 ఆదివారం రోజు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కల్వకుర్తి, వెల్దండ, చార కొండ,మండలాల మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యులకు కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగింది.అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శిబిరంలో అందించే సేవలు ఉచిత వైద్యుల కన్సల్టేషన్డయాగ్నస్టిక్ పరీక్షలుఆరోగ్యంపై అవగాహన మా ప్రధాన దృష్టి వ్యాధి నివారణ సంరక్షణముందస్తుగా వ్యాధులను గుర్తించడం ఆరోగ్యంపై అవగాహన కల్పించడం.సమాజానికి సమాచారం చేరవేసే జర్నలిస్టు మిత్రులు,తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది అని ఆయన అన్నారు.వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన అన్నారు

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక,జాతీయ విద్యార్థి సమైక్య ల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ప్లకార్డులతో బుధవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్,జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ లు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సంవత్సరాల తరబడి స్కాలర్షిప్ లు విడుదల చేయకపోవడం వలన ఎంతోమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అమాయకులైన ఎస్సి,ఎస్టి,బిసి,మైనార్టీ పిల్లలు పేదరికంతో స్కాలర్షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని,వారికి సమయ కాలంలో స్కాలర్షిప్ పడకపోవడం వల్ల కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు చేస్తున్నాయని,స్కాలర్షిప్ పడలేదు కాబట్టి ఫీజులు కడితేనే మీ సర్టిఫికెట్లు ఇస్తామని ఆంక్షలు పెట్టి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని,అంతేకాకుండా రెక్కాడితే కానీ డొక్కాడని పేద,మధ్యతరగతి కుటుంబీకులైన విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న స్పందించకపోగా కనీసం విద్యార్థుల వంక కూడా చూడడం లేదని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయకపోతే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ అన్ని కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శివ శంకర వర ప్రసాద్,బచ్చలి నాగరాజు,తిరుపతి,తుల సింధుజ,దివ్య,సువర్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి



ఖమ్మం, లోకల్ గైడ్ :ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక టీటీడీసీ మీటింగ్ హాల్ లో మధిర నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో చేపట్టనున్న పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై బుధవారం అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన పైలెట్ ప్రజావాణి కార్యక్రమం తరహాలో మధిర నియోజకవర్గం పరిధిలోని 5 మండలాలలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రజావాణి కార్యక్రమం అమలులో అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సానుకూలంగా ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని, మనం చేయలేని దరఖాస్తులకు తప్పనిసరిగా కారణాలు తెలియజేస్తూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలోనే ప్రజలకు సమస్యలు పరిష్కారం కావాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఐ.ఫ్.సి. (ఇన్ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్) ద్వారా దరఖాస్తులు తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ ప్రజావాణి కార్యక్రమం క్రింద మండల కేంద్రంలోని ఐ.ఎఫ్.సి. సెంటర్ లో సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి రశీదు అందించడం జరుగుతుందని, ఆన్ లైన్ ద్వారా కూడా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఐఎఫ్సి సెంటర్ ద్వారా దరఖాస్తుల స్థితిగతులను కూడా తెలుసుకోవచ్చని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుల స్టేటస్ సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు సంబంధిత అధికారులకు పైలెట్ ఐటీ సిస్టం ద్వారా చేరుతాయని అన్నారు. ప్రతి నెల మండల స్థాయిలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ప్రజావాణి దరఖాస్తుల స్థితిగతులపై వచ్చే ఫిర్యాదులకు వెంటనే సంబంధిత అధికారులు సమాధానం చెబుతారని, మండల స్థాయి అధికారులంతా పబ్లిక్ హియరింగ్ కు హాజరు అవుతారని తెలిపారు. పైలట్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అధికారులు 30 రోజులలో రిపోర్టు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, ఎస్.ఓ.పి. లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సఫర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, మధిర నియోజకవర్గ 5 మండలాల అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కరీనా, శ్రీహర్ష, అఖిల్ సూర్య, రైతు స్వరాజ్య వేదిక, కిసాన్ మిత్ర, ఏఎస్ డిఎస్, జాగృతి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాద లింక్ కల్గిన్నాడని అనుమానితుని అరెస్ట్

బోధన్ ,లోకల్ గైడ్ : ఐసిస్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగిన్నాడని ఓ వ్యక్తిని కేంద్ర దర్యాప్తు ప్రత్యేక నిఘా బృందం అదుపులోనికి తీసుకొన్న సంఘటన చర్చనీయాంశం అయింది . నిజామాబాద్? జిల్లా బోధన్?లో ఉగ్రవాద లింకులు మరోమారు కలకలం సృష్టించాయి. కేంద్ర దర్యాప్తు సంస్థలు బోధన్? పట్టణంలో బుధవారం తెల్లవారు జామున విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. కాగా, ఐసిస్?తో సంబంధాలు కలిగి ఉన్నట్లు అనుమానిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం . అనంతరం బోధన్? కోర్టులో ప్రవేశపెట్టి కస్టడీకి తీసుకున్నట్లు తెలిసింది.కాగా.. ఉగ్రవాద నిరోధక చర్యల్లో భాగంగా కేంద్ర నిఘా సంస్థలు, ఢిల్లీ స్పెషల్? సెల్? పోలీసులు ఐసిస్?తో సంబంధాలు కలిగి ఉన్న వారిపై గత కొంత కాలంగా నిఘా ఉంచాయని తెలుస్తోంది . ఈ క్రమంలో అషర్? డానిష్? అనే ఉగ్రవాద సంబంధ అనుమానితను జార?ండ్?లోని రాంచీలో ఇటీవల అరెస్ట్? చేసిన విషయం విదితమే . అనంతరం అతడు ఇచ్చిన సమాచారం మేరకు దేశ వ్యాప్తంగా తనిఖీలు చేపట్టాయి. ఢిల్లీలో మరో ఉగ్రవాదిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని బోధన్? పట్టణంలో కూడా కేంద్ర దర్యాప్తు సంస్థకు చెందిన బృందాలు జల్లెడ పట్టాయి. పక్కా సమాచారం మేరకు ఉగ్ర మూలాలు కలిగిన వ్యక్తిని అరెస్టు చేశాయి. అతని వద్ద ఐసిస్? కార్యకలాపాలకు సంబంధించిన కీలక సమాచారం రాబట్టడంతో పాటు ఓ ఎయిర్? పిస్టల్? స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయమై స్థానిక పోలీసులు మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు కేంద్ర దర్యాప్తు సంస్థలు సైతం అధికారికంగా విషయాలు వెల్లడించలేదు.ఇదిలా ఉండగా గతంలోనూ బోధన్? పట్టణంలో ఉగ్రలింకులకు సంబంధించి ఎన్?ఐఏ సహా పలు కేంద్ర దర్యాప్తు సంస్థలు సోదాలు చేపట్టాయి. ఉగ్ర లింకులు కలిగిన వారిపై ఆరా తీశాయి. ప్రత్యేక్షించి బంగ్లాదేశీయులు, రోహింగ్యాలకు ఇక్కడి నుంచే పాస్?పోర్టులు జారీ అయిన ఉదంతం కూడా అప్పట్లో వెలుగులోనికి వచ్చి , చర్చకు దారి తీసింది . తాజాగా ఐసిస్?తో సంబంధాలున్న వ్యక్తి బోధన్ లో పట్టుబడడం ఉమ్మడి జిల్లాలో హాట్? టాపిక్?గా మారింది. కేంద్ర దర్యాప్తు నిఘా బృందాల విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోనికి వస్తాయని స్థానికంగా చర్చించుకొంటున్నారు

## పిజి కళాశాలలో సీటు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో ఎంఎ ఇంగ్లీష్,ఎంఎ పొలిటికల్ సైన్స్,ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఈ నెల15లోపు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఎంఎ పొలిటికల్ సైన్స్,ఎంఎ ఇంగ్లీష్,ఎంకాం కోర్సులలో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు.2025-26 విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి టిజి సిపి గెట్ 2025 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.18,19,20తేదీల్లో వెబ్ ఆప్షన్స్,ఈనెల18నుంచి 20వరకు బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం మొదటి ప్రాధాన్యతగా ఆప్షన్ పెట్టుకోవాలని వివరించారు.గత సంవత్సరం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు.బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959269975లో సంప్రదించాలని కోరారు.

## ఒక్కో ఉద్యోగి..ఒక్కో మొక్క కార్యక్రమంలో మొక్కలు నాటిన కలెక్టర్, ఇతర అధికారులు

జిల్లా వ్యాప్తంగా 15వేల మొక్కలు నాటాం: జిల్లా కలెక్టర్ కే.హైమావతి



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, (లోకల్ గైడ్): పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 15వేల మొక్కలను నాటడం జరిగిందని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ' ఏక్ పేడ్ మా కే నామ్' స్ఫూర్తితో సిద్దిపేట జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి తల్లి పేరు మీద ఒక మొక్కను నాటే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.



జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ పర్యవేక్షణలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూపకల్పన చేసి జిల్లా వ్యాప్తంగా ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్కను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ మరియు వివిధ శాఖల ఉద్యోగులు అందరు కలిసి జిల్లా అధికారుల నివాస గృహాల సముదాయం సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలం వరకు ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉద్యోగులు అందరూ ఒక్కొక్క మొక్కను నాటారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అదనపు కలెక్టర్ సిద్దిపేట ఆక్సిజన్ పార్కులో కూడా ఇదే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే.హైమావతి మాట్లాడుతూ... జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 22 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంగా పెట్టుకొని, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా 100% మొక్కలను నాటామన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా సంతృప్తి చెందేలా వారి తల్లి పేరు మీద ఒక్కొక్క ఉద్యోగి ఒక మొక్కను నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ శాఖతో సహా 15 వేల మొక్కలు ఒకే రోజు నాటడం జరిగిందని తెలిపారు. తల్లికి ఏమిచ్చినా తల్లి రుణం తీర్చుకోలేమని అందుకే తల్లి పేరు మీద మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను ఆ ఉద్యోగి చూసుకోవాలన్నారని తెలిపారు. తల్లి తర్వాత భూమిని మాతతో పోలుస్తాం కాబట్టి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై భూమాత రుణాన్ని కూడా తీర్చుకునే అవకాశం ఇలా లభించిందని తెలిపారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో భూమాతకు సహకరించడంలో చిన్న ప్రయత్నమే ఒక్క ఉద్యోగి ఒక్కో మొక్క నాటడం కార్యక్రమన్నారు. ఈ కార్యక్రమం జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. దీన్ని స్ఫూర్తిగా ప్రజలందరూ కూడా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సభా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



కామారెడ్డి ,లోకల్ గైడ్ :కామారెడ్డి పట్టణంలో ఈ నెల 15 న కాంగ్రెస్ పార్టీ నిర్వహించే బహిరంగ సభాస్థలిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం సందర్శించారు . పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ %% సైన్స్ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ అమలు సంబరాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి , కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో పాటు ప్రముఖులు హాజరు కానున్నారు. ఇప్పటికే సభాస్థలిని కేబినెట్ మంత్రులు పరిశీలించారు. అయితే సీఎం తో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు హాజరుకానున్న సందర్భంగా సభా ప్రాంగణం, హెలిప్యాడ్, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్ని, వీవీఐపీ రాకపోకల మార్గాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, వీవీఐపీ రాకపోకలు, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు, దిశ సూచికలు ఏర్పాటు చేయాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సైతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో రాజ్యంలో వాటాకై పోరాడాలి రచయిత్రి దాసోజు లలిత




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ శ్రామిక కులాలు తెలంగాణ కోసం పోరాడినారు కానీ అధికారంలో వాటా అడగలేదని నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడినారు కానీ నిధుల్లో, వనరుల్లో, భూమిలో బహుజనుల వాటా అడగలేదని విద్యార్థులు, మహిళలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాజ్యంలో వాటాకై పోరాటం చేయాలని సహజ రచయిత్రి దాసోజు లలిత పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వార్డ్ క్లాసెస్ (ఒబిసి) ఉపాధ్యక్షురాలు డాక్టర్ టి విజయలక్ష్మి అధ్యక్షతన హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హొటల్ లో జరిగిన మహిళా చైతన్య సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కల్వకుంట్ల కవిత లాంటి వారు 10 ఏండ్లు అధికారం అనుభవించి సామాజిక న్యాయం జరగలేదని, సామాజిక తెలంగాణ ఏర్పడలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.సబ్బండ కులాలు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న



తెలంగాణలో బి.సి లకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. రాత్రికి రాత్రే ఇ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బి.సి విద్యావంతులకు అన్యాయం చేస్తున్న స్థితిని గమనించి పోరాటం చేయాలని అన్నారు. ధిక్కార స్వరం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళా బిల్లులో బి.సి వాటా కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణంతో బి.సి కుల వృత్తులు నాశనమై బాటబతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని, రెక్కల కష్టం మీద బతుకులేదుస్తున్న బి.సి ల బతుకులు బాగుపడాలంటే రాజ్యములో వాటా కోసం యుద్ధం చేయాలని అన్నారు. ఎదిగిన మహిళలు బహుజన విలాసాలను వీడి రాజ్యాధికారం కోసం చర్చలు చేయాలని, ఆధిపత్య పాలకుల ప్రలోభాలకు లొంగి జీవించినంత కాలం విముక్తి సాధ్యం కాదని అన్నారు. విద్యార్థినులు, మహిళలు చట్టసభల్లోకి చేరిన నాడే సమసమాజ ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిట్ ప్రొఫెసర్ రమాదేవి మాట్లాడుతూ ఆనాటి కాలంలో చాకలి ఐలమ్మ తిరగబడిన తెగువ స్ఫూర్తితో నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో యుద్ధం చేయాలని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా రాజ్యాధికారం చేపట్టాలని, రాజ్యాధికార యుద్ధంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒబిసి అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థి లోకం పాలకవర్గాల కుట్రలను తెలుసుకోవాలని, ఇ డబ్ల్యు ఎస్ ద్వారా ఎదుగుతున్న బి.సి లకు జరుగుతున్న నష్టాన్ని ఎదురించాలంటే రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒబిసి ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్, నాయకులు వేణుమాదవ్, ఎం ఎన్ మూర్తి, సరిత, పద్మజాదేవి, నాయిని సరస్వతి, మౌనిక, భవాని, మేదరి సంఘం రాష్ట్ర నాయకులు దీకొండ సరిత, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర నాయకురాలు సామనపల్లి లక్ష్మీ, కార్పొరేటర్లు రావుల కోమల, చీకటి శారద, బైరి లక్ష్మీ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, న్యాయవాదులు కన్నూ పద్మ, శ్రీలత, వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతి కుమార్, శంకరాచారి, గొల్లపల్లి వీరస్వామి, గడ్డం కేశవమూర్తి, కొలిపాక దేవిక, చిలువేరి రమ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలి ఖాళీలు భర్తీ చేసి, పనిభారం తగ్గించాలి



నిజామాబాదు ,లోకల్ గైడ్ : ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ ఎస్ పిడి కార్యాలయంలో ఏఎస్ పి డి రాధారెడ్డి ని కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య




పెరుగుతుంటే, సిబ్బంది సంఖ్య తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన, కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు ?26వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీని చెల్లించాలన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర ఎస్పిడి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీయూసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, శశికళ, అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు వీరమని, లక్ష్మీ, రాష్ట్రనాయకులు , సునీత, అశోక్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి జర్నలిస్ట్ రఘునందన్ ను శస్త్ర చికిత్స అనంతరం పరామర్శించిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పిన సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా (కెపి)



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నకేశంపేట మండలం సాక్షి జర్నలిస్టు రఘునందన్ ను షాద్నగర్ నియోజకవర్గ తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ నాయకులు ఖాజాపాషా (కెపి), షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, నరసింహ రెడ్డి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రయాణాల్లో భద్రత నియమాలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకం జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ సుధీర్



వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ :వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ నిజాం నవాబులకు ఆయన తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటంలో మార్మోగించిన అన్నారు.అట్టి కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్ ,జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




కామారెడ్డి(బాన్సువాడ),లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం మున్సిపల్ కార్యాలయంలో బాన్సువాడ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డుకు ఎంపికైన 17 మంది ఉపాధ్యాయులను బుధవారం సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ప్రశంశ పత్రాలను ,జ్ఞాపికలను అందజేశారు .సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు . సమాజం మార్పు చెందాలంటే ఉపాధ్యాయుల వల్లే సాధ్యమవుతుందని అన్నారు .నేడు విద్య లేక పోతే విలువ లేదు. ఆ విలువను అందిస్తున్నది ఉపాధ్యాయులు అని కొనియాడారు . పాఠశాల దేవాలయం, అందులో పనిచేసే ఉపాధ్యాయులు దేవుళ్ళు.పసతులు, మౌళిక సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత, వాటిని ఉపయోగించి విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు . బాన్సువాడ నియోజకవర్గాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాను, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .

## కార్మికుల పక్షాన నిలిచి పరిశ్రమతో మాట్లాడి ఆర్థిక సహాయం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. కార్మికుల సమస్యల పక్షాన ఎల్లప్పుడూ నిలిచే ఆయన, ఈసారి సాయిబాబా స్టెయిల్టెక్ పరిశ్రమలో గాయపడ్డ కార్మికుడికి అండగా నిలిచారు. గత శనివారం జరిగిన ప్రమాదంలో అమర్ సింగ్ (59) అనే కార్మికుడు మెషిన్‌లో పడి కుడిచేయి కోల్పోయారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళన చెందిన బాధిత కుటుంబం ఎమ్మెల్యేను ఆశ్రయించింది. వెంటనే స్పందించిన మహిపాల్ రెడ్డి, గాయపడిన కార్మికుడికి మెరుగైన చికిత్స కల్పించాలని ధ్రువ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి, అమర్ సింగ్‌కు 25 లక్షల పరిహారం అందేలా చేశారు. బుధవారం సాయంత్రం పఠాన్ చేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంపెనీ ప్రతినిధుల సమక్షంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అమర్ సింగ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన ఎప్పుడూ ముందుంటూ సహాయం చేస్తున్నందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కు రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. గతంలో ఆగ్రోఫెల్ రబ్బర్ ఫ్యాక్టరీలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుడి కుటుంబానికి రూ.60 లక్షల పరిహారం అందేలా చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ, ఈసారి కూడా గూడెం మహిపాల్ రెడ్డి అదే ధోరణిలో కార్మికుల పక్షాన నిలిచారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజన్ సింగ్, ఆకుల శ్రీశైలం, పరిశ్రమ ప్రతినిధులు, బొంటిని సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



కామారెడ్డి ,లోకల్ గైడ్ :కామారెడ్డి కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్.వి. చందర్ నాయక్ , అదనపు కలెక్టర్ వీనా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నం. దళిత%-%బహుజన సమాజానికి ఆమె ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ ,బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, రాజయ్య , శ్రీకాంత్,నాగరాజు, రాజేశ్వర్, పవన్, అశోక్, సునీత, విజయ,జిల్లా అధికారులు ,పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు

## అధిక వర్షాలతో దెబ్బతిన్న జంగమ్మర్రి మామ్దాపూర్ రోడ్ పునరుద్ధరణ





కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా జంగమ్మర్రి నుండి మామ్దాపూర్ వరకు ఆర్ అండ్ బి రహదారి ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కారణంగా దెబ్బతింది. రహదారి పైభాగం కొట్టుకుపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎస్డిఆర్ఎఫ్/ఎన్డిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో రహదారి మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాబోయే రోజుల్లో రహదారిని పూర్తిగా పునరుద్ధరించి రాకపోకలకు అనుకూలంగా మార్చే చర్యలను ఆర్ అండ్ బి అధికారులు చేపడుతున్నారు.

## భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):భద్రకాళి దేవాలయం మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్,హనుమకొండ: భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని కుడా, దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా అంతకుముందు భద్రకాళి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని



సూచించారు. వచ్చేనెల దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి దర్శన నిమిత్తం వస్తుంటారు కాబట్టి అందుకు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆలయం ముందు, పార్కింగ్ స్థలాల్లో ఉన్న షాపులను పక్కకు మార్చాలని అన్నారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, భద్రకాళి దేవాలయ ఈవో రామల సునీత, ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, భద్రకాళి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రవణ్ కుమార్ రెడ్డి, వీరన్న, పూర్ణ చందర్, స్రవంతి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా హనుమకొండలోని వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద రానున్న బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్థల పరిశీలన చేశారు. ఏర్పాట్ల సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## అధిక వర్షాలతో దెబ్బతిన్న పాల్వంచమర్రి జంగమ్మర్రి రోడ్ పునరుద్ధరణ పనులు



కామారెడ్డి ,లోకల్ గైడ్ : పాల్వంచమర్రి నుండి జంగమ్మర్రి వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కారణంగా దెబ్బతింది. ముఖ్యంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న మోరమ్ కొట్టుకుపోవడంతో రహదారి బలహీనమైంది. వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్, ఎస్డిఆర్ఎఫ్/ఎన్డిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో రహదారి మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి.రాబోయే రోజుల్లో రహదారిని పూర్తిగా పునరుద్ధరించి రాకపోకలకు అనుకూలంగా మార్చే చర్యలు అధికారులు చేపట్టారు బుధవారం ఈ పనులను ఈఈ పంచాయతీరాజ్ మోహన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ చర్యల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## బీర్కూర్ తండా రోడ్డు మరమత్తు పనులు




కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని బీర్కూర్ తండా నుండి తెలంగాణ తిరుపతి దేవస్థానంకు వెళ్లే దారిలో అధిక వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్డుకు 1 లక్ష 20 వేల రూపాయలతో మరమత్తు పనులను చేపట్టారు. అదేవిధంగా ఇదే రహదారిపై ఆరు కల్వర్టులను నిర్మించేందుకు 20 లక్షల రూపాయలు మంజూరై పనులు ప్రారంభిస్తున్నామని ఈ పనులను పర్యవేక్షిస్తున్న బాన్సువాడ పంచాయతీరాజ్ ఈఈ ఆంజనేయులు తెలిపారు.

## సంచార విముక్త జాతుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సంచార విముక్త జాతుల సమ్మేళనంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.అత్యంత వెనకబడిన కులాలకు సైతం అన్ని వర్గాలతో సమ ప్రాధాన్యం కల్పించడానికి బీసీ



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఎంబీసీ కార్పొరేషన్ సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని రవీంద్రభారతిలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ గారు ,పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ,ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపాటి జైపాల్ , మాజీ ఐఏఎస్ చిరంజీవి, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వినాయక్ నగర్ లో గల ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా



శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి మొండి వైఖరిని నిరసిస్తూ.... అక్కన్నపేట బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



హుస్నాబాద్ , అక్కన్నపేట మండలం, సెప్టెంబర్ 10, (లోకల్ గైడ్): హుస్నాబాద్, కోహెడ అక్కన్నపేటలను కరీంనగర్ కలుపుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైన వలస వాద మంత్రి మొండి వైఖరిని నిరసిస్తూ బుధవారం అక్కన్నపేట బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అక్కన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిసిన 100 రోజులలోపే హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేటని కరీంనగర్ లజ కలుపుతామని హామీ ఇచ్చి నేటికీ 1000 రోజులు కావొస్తున్నా, కరీంనగర్ లో కలపకుండా మాట తప్పిన మంత్రిని ప్రతి గ్రామంలో ఆడుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణు గోపాలరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ మడక రవికుమార్, ఎస్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్, గుగులోత్ తిరుపతి నాయక్, మాజీ సర్పంచ్ లు సందవేనా కుమార్, మాలోత్ రాజ్ కుమార్, బిజెపి నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్,సంక్రె సంతోష్, కుంట సప్నారెడ్డి, ఆవుల కుమార్, బాబురావు, జంగపల్లి శ్రీను, లక్ష్మణ్ నాయక్, జగదీశ్వరచారి, సలేంద్ర తిరుపతి, రైనా నాయక్, సంతోష్ చౌహాన్, శ్రీధర్ రెడ్డి, స్వామి, సమ్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్, ప్రభాకర్, మధు, రాజు, రాజకుమార్, ప్రశాంత్, సంజీవ రెడ్డి, లింగాల యాదయ్య, బొడిగే ప్రవీణ్, చొప్పరి కుమార్, జంగపల్లి యాదగిరి,రాజన్ నాయక్, సమ్మన్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## విపత్తు సమయాలలో సమర్థవంతంగా సేవలు అందించాలి

'ఆపద మిత్ర' మాస్టర్ ట్రైనర్లకు అదనపు కలెక్టర్ హితవు



నిజామాబాద్, లోకల్ గైడ్ : అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని నిజామాబాదు జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు ఆపద మిత్ర వాలంటీర్లు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను కలిశారు. జిల్లాలో 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లు మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకోగా, వారిలో నిజామాబాద్ జిల్లా నుండి ఐదుగురిని, ఖమ్మం జిల్లా నుండి ఐదుగురు, నల్లగొండ జిల్లా నుండి పది మందిని మాస్టర్ ట్రైనింగ్ కోసం ఎంపిక చేసి బెంగళూరులోని ఆర్.ఏ.ముండ్ కూరు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అకాడమీలో 21 రోజుల పాటు మరింత మెరుగైన శిక్షణ అందించారు. నిజామాబాద్ జిల్లా నుండి ఎన్.సురేఖ, జె.జమున, బి.రాజు, టి.వెంకటేష్, జి.సునీల్ లు శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వారిని అభినందిస్తూ, మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్లను అందజేశారు. మూడు వారాల పాటు బెంగళూరులో అందించిన శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున, విపత్తు సమయాలలో తక్షణమే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు మిగతా వాలంటీర్లకు విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి అనే అంశాలపై మెళుకువలు తెలుపాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల వలె సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, మాస్టర్ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాల గురించి వివరాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ఇసుక దోపిడీ ఐదు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మండలంలోని వాగుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను అశ్వారావుపేట పోలీసులు స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. మండలంలో ఇందిరమ్మ గృహాల పేరుతో కొందరు ఇసుక స్మగ్లర్లు తమ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇసుక దందా మొత్తం ఇందిరమ్మ గృహాల పేరుతో నడుస్తుండడంతో అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందని, ప్రభుత్వం కూడా ఇందిరమ్మ గృహాలకు కూపన్లు జారీ చేయడంతో అక్రమంగా తరలిస్తున్న ఇసుక సైతం ఇందిరమ్మ గృహాలకే అనుకునే పరిస్థితి ఎదురైందని, ఇదే అదనుగా భావించిన కొందరు ఇసుక స్మగ్లర్లు లబ్ధిదారుల వద్ద నుండి కూపన్లు తీసుకొని ప్రతిసారి అవే కూపన్లు చూపిస్తూ వందల ట్రాక్టర్ల ఇసుకను మండలంలోని వాగుల నుండి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ కార్యాలయం నుండి జారీ చేసిన ఇసుక కూపన్ల విషయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, అటువంటి కూపన్లను రిసీవ్ చేసుకునే అధికారులు కూడా లేకపోవడంతో ఇసుక స్మగ్లర్ల పని తేలికైందని చెప్పవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పోలీసులు ఇసుక స్మగ్లర్ల అక్రమాలను అరికట్టి అసలైన లబ్ధిదారులకు ఇసుకను అందేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి బుధవారం సాయంత్రం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు, ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, ఉపాధి హామీ కూలీలచే పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగింపు, ఈజీఎస్ కాంపోనెంట్ మెటీరియల్ పనుల పురోగతిపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, ఏపీఓ లు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పై అంశాలలో ప్రగతి గురించి ఒక్కో మండలం వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని ఇందిరమ్మ కమిటీల ద్వారా కొత్త లబ్ధిదారులకు తెలియజేస్తూ, అందరూ మార్కింగ్ చేసుకుని నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. లబ్దిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను వెంటనే గుర్తించి జాబితాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇటీవల భారీ వర్షాలకు ఇసుక మేటలు వేసిన ఆరు మండలాల్లోని పంట పొలాల్లో ఉపాధి హామీ కూలీలతో



ఇసుక మేటలు తొలగింపజేయాలని అన్నారు. పనుల జాతరలో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరీ తెలిపిన మేజిక్ సోక్ పిట్లు, పశువుల కొట్టాలు, వర్మీ కంపోస్ట్ తదితర నిర్మాణ పనులను వెంటనే చేపట్టి, సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసేందుకు వీలుగా మరోసారి క్షేత్రస్థాయిలో కార్యాలయాల భవనాలను పరిశీలించి, సమగ్ర వివరాలతో నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి, డీపీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జె.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెల్ల శంకర్ అన్నారు. ఆధ్వర్యంలో బుధవారం బాబు క్యాంప్ బీసీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్ మాట్లాడుతూభూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాట స్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకమని ఆయన తెలిపారు. ఆమె జీవితం నుంచి తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకు మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నాభాయ్, నరేందర్, దుర్గాప్రసాద్, ముత్యాల ప్రభాకర్, అన్నందాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న అపార్ట్మెంట్ కమిటీ సమావేశం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): ఈనెల 14న అపార్ట్మెంట్ నూతన కమిటీని ఏర్పాటు చేయడానికి అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు హాజరు కాగలరని తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ అపార్ట్మెంట్ అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని నూతన కమిటీ ఏర్పాటు చేయడానికి ఈ నెల 14న ఆదివారం రోజున టీచర్స్ కాలనీ మధువాని అపార్ట్మెంట్స్ లో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. పాత కమిటీ అధ్యక్షుల కాలపరిమితి పూర్తయి దాదాపు పది హేను నెలలు నుండి కమిటీని ఏర్పాటు చేయకపోవడం వలన అపార్ట్మెంట్ వాసుల సమస్యలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కాబట్టి తక్షణమే నూతన కమిటీని ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, మర్రి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సారంగపాణి, రాజేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ముగ్గురు కూలీలు మృతి



గద్వాల /అయిజ, లోకల్ గైడ్:అయిజ మండలం భూంపురం గ్రామంలో పిడుగుపడి ముగ్గురు కూలీలు మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భూంపురం గ్రామానికి చెందిన కడుపులన్న అలియాస్ తిమ్మప్ప అనే రైతు సీడ్ పత్తి పంటను సాగు చేస్తున్నారు. బుధవారం సీడ్ క్రాసింగ్ పనికి కూలీలను తీసుకెళ్లారు. పొలంలో సీడ్ క్రాసింగ్ చేసుకుంటుండగా సాయంత్రం కొద్దిపాటి వర్షం ప్రారంభం కావడంతో అందరు ఓ చెట్టు కిందకు వెళ్లారు. కొద్దిసేపటికి ఒక్కసారిగా పెద్ద శబ్దంతో చెట్టుపై పిడుగు పడింది. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలు పులికల్ గ్రామానికి చెందిన సౌభాగ్య (40), భూంపురం గ్రామానికి చెందిన పార్వతమ్మ (22)లతో పాటు సర్వేష్ (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడే ఉన్న మరో ఇద్దరు కూలీలు రాజు, జ్యోతి తీవ్రంగా గాయపడడంతో స్థానికులు అయిజలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ముగ్గురి మృతదేహాలను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు మృతి చెందడంతో భీంపురం, పులికల్ గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వపరంగా మృతుల కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గ్రామ పాలనాధికారులకు కౌన్సిలింగ్

కామారెడ్డి ,లోకల్ గైడ్ :గ్రామ పాలన అధికారులకు జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ నిర్వహించి ,నియామక స్థానాలు కేటాయించారు . కామారెడ్డి జిల్లాకు మొత్తం 363 మందిని ప్రభుత్వం కేటాయించగా , వారిలో 356 మంది కౌన్సిలింగ్ కు హాజరయ్యారు . క్లస్టర్ల కేటాయింపు ఉత్తర్వులను పొందిన వారు బుధవారం నుండి వారికి కేటాయించిన క్లస్టర్లలో గ్రామ పాలన అధికారులుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి పై బైకు ర్యాలీ

వాజేడు టూ భద్రాచలం

ప్రధాన రహదారులను తక్షణమే మరమ్మత్తులు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :ములుగు జిల్లా వాజేడు నుండి భద్రాచలం వరకు ప్రధాన రహదారులను తక్షణమే మరమ్మత్తులు చేయాలని, కష్టాల్లో ఉన్న రైతులకు సరిపడ యూరియా అందించాలని, బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్ కలిసి చర్ల గాంధీ బొమ్మ సెంటర్ నుండి గుంపేనగూడెం వరకు ప్రధాన రహదారిలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి తదనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందచేసి, నాయకులు బుధవారం టీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వెంకటాపురం నుండి భద్రాచలం వరకు దాదాపు 50 కి పైగా ఇసుక ర్యాంపులు నడుస్తున్న కారణంగా వేల ఓవర్ లోడ్ లారీలు వెంకటాపురం నుండి భద్రాచలం వరకు తిరుగుతున్న కారణంగా వెంకటాపురం మండలం యాకన్న గూడెం బ్రిడ్జి కుంగిపోయి గత మూడు నెలలుగా రాకపోకలు బంద్ అయి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టనట్టే ఉందని అర్థం అవుతుందని అన్నారు. తక్షణమే నష్టపోతున్న రైతులకు 50 వేల టన్నుల మెట్రిక్ యూరియాని అందించాలని, అట్లాగే దెబ్బతిన్న రోడ్లను మొత్తం బాగు చేయాలని కుంగిపోయిన వంతెనల దగ్గర హై లెవెల్ వంతెనలు నిర్మించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ డీ అజీజ్, ఎస్ కే సాదిక్, డివిజన్ యూత్ నాయకుడు అనిల్, పోలూరి సుజాత, బుద్ధ రాజు తెల్లం లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, రాజు, బుల్లెబ్బాయి,, యూత్ అధ్యక్షుడు సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు, ఎస్ సీ సెల్ అధ్యక్షుడు రాము, కుక్కడపు సాయి, సంతపూరి సతీష్, చందు, మామిడి రాజు, మైపా ఎడ్లరామదాసు, కొమరయ్య, అలవాల కృష్ణ, సుధాకర్, కొంగూరి సోమరాజు, సాంబ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుని ఆశీర్వాదం ఉండాలి

రాజేంద్రనగర్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్




లిరాజేంద్రనగర్:, (లోకల్ గైడ్): భారత దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే రాజేంద్రనగర్ నియోజకవర్గం లో రాజేంద్రవద్ నియోజకవద్దులో వారి పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులని స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. విభిన్న మాతృలకులకు చెందిన విద్యార్థుల పట్ల గురుతర బాధ్యత ప్రజా పాలనలో మరింత పెరిగిందవి ఆయన చెప్పాడు. గురు వారు మండల విద్యాధికారి కె. శంకర్ రాథోడ్ అధ్యక్షతన శ్రీదుర్గ కన్వెన్షన్ లో నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. మాట్లాదుకూ తన బాల్యంలో పాఠశాలకు వెళ్ళి చదవకపోతే టీచర్లు కొట్టేది, బడికి పోకపోతే అమ్మ తిట్టేది అంటూ చలోక్తిగా చెప్పి అందరిని ఆకర్షించారు. ఏమైన ఉపాధ్యాయుల ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాల్సిందేనని ఆయన అన్నారు. ఉద యం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల పాఠశాలలో విద్యార్థుల భవితనే పరమావధిగా ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. విద్యార్థులకు స న్న బియ్యం భోజనం అందించడంతో పాటు ప్రభుత్వం కావలసిన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేసిందన్నాడు. చిన్న, చిన్న గదులలో ఉండే పద్మశాలిపురం, గణేష్ నగర్, మైలార్దేవ్పల్లి , శివరాంపల్లి తదితర ప్రభుత్వ పాఠశాలు తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నా టి నుంచి ఊహించని విధంగా విశాల తరగతి గదులతో అభివృద్ధి చేయడం జరిగింటన్నాడు. ప్రైవేట్ పాఠశాలలోకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందిస్తుండడం సంతోషకరంగా ఉంద న్నాడు. ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో గౌరవ మని,ప్రతి ఒక్కరూ చదువు చెప్పే గురువుల ఆశీర్వాదం పొందాలని చెప్పారు. అంతన ముందు రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్ మాట్లాడుతూ మండల పరంలో 89 వేల మంది మంది విద్యార్యలకు ఈ ఏడాది విద్యాబుశక్తులు చెబుతున్నానున్నారు. మండల పరిధిలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహసలు కూడా ప్రభుత్వ నిబంధనలు అమసరించి విద్యావ్యాప్తికి చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పాడు. 750 మంది ఉపాధ్యాయులు ఉండగా వారిలో 35 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. వారితో పాటు మిగతావారు కూడా నిష్ణాతులైన ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విద్యాభివృద్ధి పట్ల చూపే ప్రత్యేక శ్రద్ధ తన సర్వీసులో మరి ఎక్కడ చూడలేదు అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె. హనుమంతరావు, రంగారెడ్డి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు గోపాల్ నా యక్ గెజిటెడ్ హెడ్ మాస్టర్లు సుగుణ, బుక్య శ్రీను నా యర్. ఝాన్సీ, శ్రీలత, చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ మాస్టర్ రవి కుమార్, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు సుదర్శన్, కె. వెంకటయ్య, మహేశ్వర్, వెంకటప్ప, ఎం. బాల క్రిష్ట, రహమాన్, మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రతినిధులు ప్రభాకరాచారి, శ్రావణ్ కుమార్, ఎస్ఆర్. రజనీకాంత్, మల్లెల శ్రీనివాస్ రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు

## రిజిస్ట్రేషన్ శాఖలో అలసత్వం



నిజామాబాదు ,లోకల్ గైడ్ : రిజిస్ట్రేషన్ శాఖలో తీవ్ర అలసత్వం నెలకొంది . కుక్కతోక వంకర అన్నట్లు వారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదని పలువురు ఆరోపిస్తున్నారు . ఉమ్మడి నిజామాబాదు , కామారెడ్డి జిల్లాల్లో రెజిస్ట్రేటిన్ల ప్రక్రియలో జాప్యం నెలకొని ,ఆయా కార్యాలయాల్లో గంటల తరబడి వెచిండాల్సి వస్తుందని వాపోతున్నారు . రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో అనేక సంస్కరణలు చేపట్టింది. ముఖ్యంగా వేగవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంది. కేవలం పది నిమిషాల నుంచి అరగంట వ్యవధిలో రిజిస్ట్రేషన్? ప్రక్రియ జరిగేలా మార్పులు తీసుకు వచ్చింది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పలు సబ్? రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇది పూర్తి స్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు ఉన్నాయి . దీంతో డాక్యుమెంట్ల కోసం వచ్చిన వారు గంటల తరబడి ఆయా కార్యాలయాల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఉదాహరణకు నిజామాబాద్ అర్బన్? రిజిస్ట్రేషన్? కార్యాలయం పరిధిలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇక్కడ ఇద్దరు సబ్? రిజిస్ట్రార్లు ఉన్నప్పటికీ డాక్యుమెంట్ల కోసం వచ్చిన వారు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. బుధవారం పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ల కోసం ఆన్?లైన్? స్లాట్లు రాగా, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు చాలా సమయం పట్టింది. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు తిప్పలు పడ్డారు. పది నిమిషాల్లో ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ, తాము గంటల తరబడి కార్యాలయాల్లోనే వేచి ఉండాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు . టెక్నాలజీ పరంగా రిజిస్ట్రేషన్ల శాఖ మార్పులు తీసుకొచ్చినప్పటికీ ఆశించిన ఫలితం ఉండడం లేదనే విమర్శలు నెలకొన్నాయి . స్లాట్?కు అనుగుణంగా రిజిస్ట్రేషన్? ప్రక్రియ జరగాల్సి ఉన్నా , అందుకు విరుద్ధంగా సబ్? రిజిస్ట్రార్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి . ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టి సారించి రిజిస్ట్రేషన్ల శాఖ పనితీరు మెరుగు పర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్ల కోసం వచ్చే బాధితులు కోరుతున్నారు.

## ఈ నెల 15న జరగనున్న ఏ.పి. గ్రామ రెవెన్యూ సహాయకుల సదస్సును జయప్రదం చేయండి

వి.ఆర్.ఏ.గూడూరు డివిజన్ అధ్యక్షులు పి.శ్రీనివాసులు

తిరుపతి జిల్లా, ఏ.పి. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సదస్సు ను జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా గూడూరు లో నిర్వహించడం జరుగుతుం దని, వి.ఆర్.ఏ. గూడూరు డి విజన్ అధ్యక్షులు పారిచర్ల శ్రీ నివాసులు బుధవారం గ్రామ ఉద్యోగుల భవనంలో ఏర్పా టుచేసిన పత్రికా విలేకరుల స మావేశంలో తెలియజేయడం జరిగింది. ఆయన మాట్లాడు తూ గ్రామ రెవెన్యూ సహాయ కులకు పే స్కేలు అమలు చే యాలని వీఆర్వో అటెండర్లుకు ప్రమోషన్లు కల్పించాలని, అలా గే గ్రామ రెవెన్యూ సహాయకు లు వి.ఆర్.ఏ.లు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వి.ఆర్. ఏ.ల సమస్యలు పరిష్కారానికి అనేక దపాలుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నా ఏ ఒక్క సమస్య ఇప్పటి వ రకు పరిష్కారానికి నోచుకోలేద ని, కావున దీర్ఘకాలికంగా ఆగి ఉన్న సమస్యల పరిష్కారం కొ రకు ఈనెల 15వ తేదీ సోమ వారం మాయాబజార్ లోని వా టర్ ట్యాంక్ వద్ద నున్న డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వ ద్ద నుండి ప్రదర్శనగా బయలు దేరి వివేకానంద రోడ్డు మీదగా గూడూరు సబ్ కలెక్టర్ కార్యాల యంకు చేరుకొని తమ సమ స్యలపై వినతి పత్రం అందజే యడం జరుగుతుందని ఆయ న తెలియజేశారు. డిమాండ్స్ వి.ఆర్.ఏ.లకు పే స్కేల్: అమ లు చేయాలని నైట్ వాచ్మెన్, అటెండర్ డ్యూటీ లను నిలు పుదల చేయాలని, వి.ఆర్.ఏ. లకు వి.ఆర్వో.లుగా ప్రమోషన్లు కల్పించాలని, అటెండర్,నైట్ వాచ్మెన్ పోస్టులను వి.ఆర్.ఏ. లతో భర్తీ చేయాలని కాళీ పో స్టులలో 70% వి.ఆర్.ఏ. లకు కేటాయించాలని నామినీ లను వి.ఆర్.ఏ.లుగా గుర్తించాలని పలు సమస్యలపై సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాల ని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఏ. నాయకుల సంఘం జిల్లా కార్య దర్శి కొల్లపూడి సుబ్బయ్య, గూడూరు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు సమయాల రామ య్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ విజయ అమ్మవారి దివ్య ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ లభించుగాక

కోటా సునీల్ స్వామి వారు

తిరుపతి జిల్లా, గూడూ రు..శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆ లయ ప్రధాన స్వామి వార్లు కోటా సునీల్ స్వామీ వారు భక్తులు తో మాట్లాడుతూ అమ్మవారి కరుణతో మీ గృహంలో ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు నిండు గానూ, మీ వ్యాపారం, వృత్తి, విద్యలో విజయా లు చేకూరుగానూ, అన్ని అడ్డంకులు తొలగిపోయి ధర్మం, జ్ఞానం, భక్తి మీతో ఉండుగానూ,అమ్మవారి శక్తి కటాక్షం ఎల్లప్పుడూ రక్షణ గా నిలిచేలా ఉండుగాక.ఓం శ్రీ విజయ దుర్గాయైనమః అన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

గూడూరు, : తిరుపతి జిల్లా, గూ దూరు రెండో పట్టణ శివారు ప్రాంత మైన గాంధీనగర్ క్రిస్టియన్ సమాధు ల తోట వద్ద అనుమానాస్పద స్థితి లో యువకుడు మృతి చెందాగా. స మాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించి మృతి చెందిన యువకుడి పేరు రహిద్ బాషా "ము న్నా" "35" టిడ్కో అపార్ట్మెంట్లో ఉం టూ కార్ డ్రైవర్ గా పని చేస్తున్న ట్లుగా సమాచారం. కేసు నమోదు చేసుకుని మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

## బెర్రీ బోర్రర్ వైరస్ పట్ల కాఫీ రైతులు ఆందోళన చెందవద్దు.

అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండండి.కాఫీ ఫీల్డ్ కన్సల్టెంట్ బాలక్రిష్ణ.

కాఫీ పంటకు సోకుతున్న బెర్రీ బోర్రర్ వైరస్ వ్యాప్తి పట్ల కాఫీ రైతులు ఆందోళన చెందవద్దని కాఫీ ఫీల్డ్ కన్సల్టెంట్ బాలక్రిష్ణ అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయిన అంజలి శనివారం గ్రామ పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు ఆధ్వర్యంలో కాఫీ బెర్రీ బెర్రర్ వైరస్ నిర్మూలన పై గ్రామ సభ నిర్వహించారు. వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, ఉప సర్పంచ్ కే ఉత్తరకుమారి పంచాయతీ కార్యదర్శి శివ లతో పాటు కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ కాఫీ పంటకు బెర్రీ బోర్రర్ వైరస్ వైరస్ సోకి తోటలను నాశనం చేస్తుందన్న విషయం యదార్థం అన్నారు. కానీ అరకు ప్రాంతంలో వ్యాపించినంత ఉధృతంగా ఈ ప్రాంతంలో లేదన్నారు. అరకు ప్రాంతంలో బయటపడిన ఈ వైరస్ చింతపల్లి మండల కేంద్రంలో ఉద్యాన పరిశోధనా స్థానం వద్ద కూడా వెలుగు చూడడంతో మండలంలోని అన్ని ప్రాంతాలలో కాఫీ రైతులకు ఆ వైరస్ పట్ల అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వైరస్ ఆనవాళ్ళు లేవనీ, భవిష్యత్ లో అటువంటి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే సమీప సచివాలయాలకు ఫిర్యాదు చేయాలని, తద్వారా మిగిలిన అన్ని శాఖలు అప్రమత్తమై సమన్వయంతో ఆ వైరస్ అంతానికి కృషి చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్ రాజబాబు, వైస్ ఎంపీపీ వెంగళరావు లు మాట్లాడుతూ ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు సమిష్టి గా పని చేయడం, రైతులకు అవగాహన కల్పిస్తు, అప్రమత్తం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వో శ్రీనివాస్, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు రామస్వామి. బీ వో డీ పోతురాజు, సి ఎల్ డబ్ల్యూ గిరి ప్రసాద్, వీ ఆర్ ఓ నాగరత్నం, వీహెచ్ఏ, డ్వాక్రా మహిళలు కాఫీ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణాన్ని రాజకీయం చేయొద్దు.

### అందరి సహకారంతోనే రహదారి నిర్మాణం పూర్తి అయ్యింది.

ఎన్నో ఏళ్ళ కల సాకారం చేసుకోగలిగాం.

రహదారి నిర్మాణం పూర్తి అయిందన్న సంతోషం లేకుండా చేయకండి.

అంజలి శనివారం సర్పంచ్ రాజుబాబు, సిపిఐ మండల కార్యదర్శి పోతురాజు.

అంజలి శనివారం ప్రధాన రహదారి నిర్మాణాన్ని రాజకీయం చేయొద్దని అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజుబాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు 78 ఏళ్ల కాలంలో అంజలి శనివారం పంచాయతీకి ప్రధాన రహదారి పెద్ద సమస్యగా ఉండేదన్నారు. ఈ క్రమంలో తరతరాలుగా ఈ పంచాయతీ ప్రజలు రహదారి, రవాణా సౌకర్యాల విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నాటి నుంచి అన్ని ప్రభుత్వాలు, అందరు పాలకులు, అధికారులతో పాటు స్థానికంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు రహదారి సమస్యపై పోరాడారన్నారు. గడచిన కొన్నేళ్లుగా ఈ పంచాయతీ సిపిఐ పార్టీకి కంచుకోటగా మారిందన్నారు. ఈ పంచాయతీ ప్రజల సహకారంతో గతంలో తమ కుటుంబం నుంచి ఎంపీటీసీగా తనను ( పేట్ల పోతురాజు), తరువాత తన సతీమణి పేట్ల రమణమ్మను సర్పంచ్ గాను, ప్రస్తుతం తన తమ్ముడు పేట్ల రాజుబాబును అంజలి శనివారం పంచాయతీ ప్రజలు ప్రజా ప్రతినిధులుగా ఆదరించారన్నారు. అటువంటి ప్రజలకు మేలు చేయాలన్న సత్సకల్పంతో అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో ఈ రహదారి నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సిపిఐ పార్టీ విజయం సాధించిన ఏకైక పంచాయతీ అంజలి శనివారం అన్నారు. రాష్ట్రంలో ఎన్నడు వామపక్ష పార్టీలు అధికారంలో లేకపోవడంతో సిపిఐ పార్టీ విజయం సాధించిన చోట అభివృద్ధి అంతంత మాత్రంగా ఉండేదన్నారు. అయినప్పటికీ పార్టీలకతీతంగా తమను ఎన్నుకున్న ప్రజలకు సౌకర్యాలు కల్పించాలనే సదుద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల నాయకుల, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అంజలి శనివారానికి రహదారి నిర్మాణం పూర్తి అయిందంటే ఆ విషయంలో అందరి సహకారం ఉందని తాము భావిస్తున్నామన్నారు. దీనిపై అటు వైకాపా, ఇటు తెదేపా నాయకులు తమ కృషి ఫలితంగానే రహదారి నిర్మాణం పూర్తి అయిందని ప్రకటనలు చేసుకోవడం వలన పంచాయితీ ప్రజలలో అసహనం ఏర్పడుతుందన్నారు. అంజలి శనివారం రహదారి నిర్మాణంలో అందరి పాత్ర ఉందని, రహదారి నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడే జాతీయ అటవీ అమరవీరుల దినం.

నేడు నిర్వహిస్తున్న జాతీయ అడవి అమరవీరుల దినాన్ని అటవీ ఉద్యోగులంతా సమన్వయంతో నిర్వహించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని డివిజనల్ అటవీ అధికారి నర్సింగరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అటవీ సంరక్షణ కొరకు ఎందరో అటవీ ఉద్యోగులు ప్రాణాలు అర్పించారన్నారు. అటువంటి వారందరిని వారు ప్రాణాలర్పించిన రోజును గుర్తు చేసుకుని జోహార్లు అర్పించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అటవీ ఉద్యోగి పై ఉందని, నేడు నిర్వహించే ఈ అమరవీరుల దినం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## బెర్రీ బోర్ వల్ల నష్టపోయిన కాఫీ రైతులను ఆదుకోవాలి

బెర్రీ బొర్రర్ వల్ల నష్టపోయిన కాఫీ రైతులకు ఎకరానికి లక్షరూపాయలు, కేజీ పచ్చికాయలకు 2 వందలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలి. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీ సాగుచేస్తున్న రైతులకు బెర్రీ బొర్రర్ కీటకం తీవ్ర నష్టం కలిగిస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ చర్యలతో పాటు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం చినలబుడు పంచాయితీ పకనకుడి గ్రామంలో ఆదివాసీ కాఫీ రైతుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కాఫీ బెర్రీ బోరర్(సీబీబీ)లేదా (హైపోథెనేమస్ హంపీ) అనే ఈ ఈగ కాఫీ పంటను నాశనం చేయడంలో దేశ వ్యాప్తంగా అత్యంత హానికార కీటకం ఇది కాఫీ కాయల్ని లేత దశలో విత్తనానికి రంధ్రం చేస్తూ లోపల గుడ్లు పెట్టేస్తూ పంటను సర్వనాశనం చేసే కంటికి కనిపించే అతి చిన్న కీటకం పాడేరు ఐటీడీఏ పరిధిలో మరింత వ్యాపించిందంటే ప్రస్తుతము లక్ష 30 వేల ఎకరాల నుండి -రెండు లక్షల ఎకరాల వరకూ పండుతున్న కాఫీ పంటల వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ చర్యలతో పాటు ఆదివాసీ కాఫీ రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు కిలో పచ్చికాఫీ కాయలకు రెండు వందల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బెర్రీ బొర్రర్ నివారణకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా ప్రత్యక నిధులు కేటాయించి నివారణ చర్యలు చేపట్టాలని బెర్రీ బొర్రర్ కీటకం ఎవరి ద్వారా ఎలా వచ్చిందో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో టాటా,నాంది, టెక్నో, మాక్స్, కాఫీ హౌస్ తదితర ప్రవేట్ కార్పొరేట్ సంస్థలు ఆదివాసీ రైతులు పండిస్తున్న

## ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ దూకుడు..



**హైదరాబాద్, :**ఫార్ములా ఈ కార్ రేస్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) దర్యాప్తు వేగవంతం చేసింది. సుదీర్ఘంగా 9 నెలల పాటు సాగిన విచారణ అనంతరం, ఈ కేసులో కీలక నివేదికను ఏసీబీ ప్రభుత్వానికి సమర్పించింది. నివేదికలోని అంశాల ఆధారంగా, అప్పటి మంత్రి కేటీఆర్‌తో పాటు పలువురిపై ఛార్జిషీట్ దాఖలు చేయడానికి అనుమతి కోరింది. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు ఏసీబీ వర్గాలు తెలిపాయి. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఈ కేసులో ఏసీబీ, అప్పటి ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ను ఇప్పటికే నాలుగు సార్లు విచారించింది. అలాగే, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ను ఐదు సార్లు విచారించి వారి స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేసింది. వీరితో పాటు బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఫార్ములా ఈ ఆర్గనైజర్లను కూడా విచారించినట్లు ఏసీబీ నివేదికలో పేర్కొంది. ఏసీబీ విచారణలో ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో క్విడ్ ప్రో కో (ఎవరో ఒకరు ఏదో ఇస్తే, దానికి ప్రతిఫలంగా మరొకరు వారికి ఏదో ఇవ్వడం) జరిగిందని నిర్ధారించినట్లు సమాచారం. ఈ రేసుకు స్పాన్సర్‌గా ఉన్న కంపెనీ, అప్పటి అధికార పార్టీకి రూ. 44 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను చెల్లించినట్లు ఏసీబీ గుర్తించింది. ఈ లావాదేవీలు క్విడ్ ప్రో కోకు నిదర్శనమని ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఏసీబీ తమ నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదికపై అడ్వకేట్ జనరల్‌తో న్యాయ సలహా తీసుకున్న ప్రభుత్వం, త్వరలో దీనిపై ఒక నిర్ణయం తీసుకోనుంది. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే కేటీఆర్, అరవింద్ కుమార్ సహా నిందితులపై ఏసీబీ ఛార్జిషీట్ దాఖలు చేస్తుంది. ఈ కేసులో కఠిన చర్యలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ నివేదికను గవర్నర్‌కు కూడా ఏసీబీ అందజేసినట్లు సమాచారం.

## సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్..



**అమరావతి,:** చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విజయవాడలో ఏపీలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలపై కూటమి ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ అని పేర్కొనడం సిగ్గుచేటుతో కూడినదని, ప్రజలకు ఇవ్వాల్సిన వాగ్దానాలు పూర్తిగా అమలులోకి వచ్చాయని చెప్పడం హాస్యాస్పదమని ఆమె పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ఒక్కటైనా పూర్తిగా అమలు అయ్యిందా? రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగులలో ఒక్కరికి కూడా 3,000 రూపాయల భృతి అందించిందా? కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? స్థాపించని పరిశ్రమలతో అగ్రిమెంట్లు చేసుకోవడం ద్వారా ఉద్యోగాలు వచ్చాయని చెప్పగలరా? ఒక్కరికి భృతి ఇవ్వకుండా, ఉద్యోగం రాకుండా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ఎలా చెప్పగలరు? అంటూ షర్మిలా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళల కోసం ప్రతీ నెల 1500 రూపాయలు అందించే హామీ అమలు అయ్యిందా? అన్నదాతలకు ఇచ్చే వాగ్దానం మోసమని ఆమె తెలిపారు. కేంద్రం ఇచ్చే 6,000 రూపాయలతో మాత్రమే రైతులను లింక్ చేసినట్టు.. 44 లక్షల రైతులకే 7,000 రూపాయలు ఇచ్చి, మిగతా 30 లక్షల రైతులకోసం పథకాన్ని కోత పెట్టారన్నారు. తల్లికి వందనం పథకంలో 87 లక్షల మంది బిడ్డల్లో 20 లక్షల మంది కోత పెట్టారని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే మూడు సిలిండర్ల పథకం అమలు వివరాలు కూడా తెలియడం లేదు. సూపర్ సిక్స్ అమలు అయ్యిందని చెప్పడం ప్రజలను నవ్విస్తున్నదని, గోరంత చేసి కొండంత వాగ్దానాలు చెప్పడం కూటమి ప్రభుత్వానికి మాత్రమే చెల్లుతుందని షర్మిలా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్, వ్యవసాయానికి సబ్సిడీ, భూమి పథకాలు, ఫీజు రీయింబర్స్, ఆరోగ్యశ్రీ చెల్లింపులు, విద్యుత్ ఛార్జీల నియంత్రణ, పెట్రోల్-డీజిల్ ధరల తగ్గింపు, జర్నలిస్టులకు ఉచిత నివాసం వంటి ప్రధాన హామీలలో ఒక్కటైనా అమలు అయ్యిందా? అంటూ ఆమె ప్రశ్నించారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, షర్మిలా రెడ్డి సీఎం చంద్రబాబు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ భేటీ.. తెలంగాణకు రక్షణ శాఖ భూములు.!



**న్యూఢిల్లీ,:** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించిన మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణ. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు.

## భారత్ దెబ్బకు.. దారికొస్తున్న ట్రంప్ మావా

భారతదేశంపై పెత్తనం చెలాయిద్దామనుకుంటున్న అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాచికలు పారడం లేదు. ఇప్పటికే మన దేశంపై 50 శాతం టారిఫ్స్ వేసినా ఇండియా మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇంకా రష్యాతో ఉన్న స్నేహంతో ఆయిల్ కొనుగోళ్లను మరింత పెంచేసింది. అలాగే డ్రాగన్ కంట్రీ చైనాతోనూ వాణిజ్య సంబంధాలను న్యూఢిల్లీ పునరుద్ధరిస్తోంది. ఇక, ఇవన్నీ మింగుడుపడని డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు దారి కొస్తున్నాడు. వాణిజ్యం విషయంలో భారత్- అమెరికా సక్సెస్‌ఫుల్ కన్‌క్లూజన్‌కు వస్తాయని అనుకుంటున్నట్లు తాజాగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడేందుకు ఎదురు చూస్తున్నానని చెప్పుకొచ్చాడు. మరోవైపు, తనతో మాట్లాడేందుకు ఎదురు చూస్తున్నానన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కామెంట్స్ కి ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా సమాధానం ఇచ్చారు. తానూ ట్రంప్‌తో మాట్లాడేందుకు వేచి చూస్తున్నట్లు పేర్కొన్నారు. క్లోజ్ ఫ్రెండ్స్ అయిన భారత్- అమెరికా మధ్య వాణిజ్య అడ్డంకులు త్వరలోనే తొలగిపోయి, సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఇరు దేశాల మధ్య సమస్యలను పరిష్కరించేందుకు తమ అధికారులు కృషి చేస్తున్నాయని.. భవిష్యత్తు కోసం న్యూఢిల్లీ- వాషింగ్టన్ కలిసి పని చేయనున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు.

# దేశం క్లిష్ట పరిస్థితిలో ఉంది!



"దేశం ఇప్పుడు క్లిష్ట పరిస్థితుల్లో ఉంది" నూటొక్క జిల్లాల అందగాడిగా పేరొందిన సినీ నటుడు, దివంగత నూతన్‌ప్రసాద్ ఒకానొక సినిమాలో చెప్పిన డైలాగ్ ఇది. నిజజీవితంలో ఇలాంటి డైలాగులు వినడం కష్టమే కానీ.. ప్రస్తుతం దేశం క్లిష్ట పరిస్థితుల్లోనే ఉందని చెప్పక తప్పదు. ఊహూ.. మనం మాట్లాడుకుంటున్నది రాజకీయాల గురించి కానే కాదు. పాక్‌తో యుద్ధం.. లేదా అమెరికాతో టారిఫ్‌ల విషయం అంతకంటే కాదు. దీనికంటే కొంచెం సీరియస్ విషయం. దేశం భవిష్యత్తును నిర్ణయించేది కూడా. ఏమిటంటారా.. తాజా గణాంకాల ప్రకారం మన సంతానోత్పత్తి రేటు తగ్గుతోంది! జనాభా తగ్గితే మంచిదే కదా అంటున్నారా? నిజమే కానీ.. అన్నివేళలా కాదు. ఎందుకంటే.. సంతానోత్పత్తి రేటు తగ్గుతూనే ఉంటే.. దేశం ముసలిదైపోతుంది. వృద్ధుల వైద్యావసరాలు తీర్చడం కష్టమవుతుంది. ఇది కాస్తా ప్రభుత్వాలపై మరింత ఆర్థిక భారాన్ని మోపుతుంది. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని పోస్టులు గమనిస్తే మీకీ విషయం అర్థమైపోతుంది. "మా దేశం రండి. ఉచితంగా ఇల్లిస్తాం. ఉద్యోగం వెతుక్కునేంతవరకూ నెలవారీ భృతి కూడా ఇస్తాం" అంటూ కొన్ని యూరోపియన్ దేశాలు ఊరిస్తున్నాయి. ఆయా దేశాల్లో సంతానోత్పత్తి రేటు దశాబ్దాలుగా తగ్గిపోతూండటం వల్ల వచ్చిన సమస్య ఇది. ఇంతకీ మన దేశంలో పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉంది? ఒక్కసారి పరిశీలిద్దాం.. 1950లలో దేశ సగటు సంతానోత్పత్తి రేటు 6.18. అంటే పిల్లల్ని కనగలిగే వయసులో ఉన్న ఒక్కో మహిళ కనీసం ఆరుగురికి జన్మనిచ్చేదన్నమాట. నిజమే మరి.. మన తాత ముత్తాతల కుటుంబాలు చాలా పెద్దవిగానే ఉండేవి. ఉమ్మడి కుటుంబాలు... బోలెడంత మంది చిన్నాన్నలు, అత్తమ్మలు, మేనమామలు ఉండేవారు. అయితే.. దేశ అవసరాల కోసం అనండి.. ఇంకో కారణం చేతనైనా కానివ్వండి ఈ సంతానోత్పత్తి రేటు క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2018లో 2.2 గా ఉన్న సంతానోత్పత్తి రేటు 2021 నాటికి 1.9కి పడిపోయింది. ఏ దేశంలోనైనా జనాభా క్రమేపీ పెరుగుతూ ఉండాలంటే సంతానోత్పత్తి రేటు 2.1 లేదా అంతకంటే ఎక్కువగా ఉండాలి. ఇంకోలా చెప్పాలంటే చనిపోయే వారికంటే పుట్టే వారు ఎక్కువగా ఉండాలంటే ఒక్కో మహిళ 2.1 మందిని కనాలన్నమాట. తాజాగా అంటే 2023ను బేస్ సంవత్సరంగా పరిగణించి చేసిన సర్వే ప్రకారం కూడా దేశ సంతానోత్పత్తి రేటు 1.9కి మించడం లేదు. అంటే... ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్‌కు ఉన్న రికార్డు చెరిగిపోనుందన్నమాట. ఎప్పుడన్నదే ప్రశ్న. ప్రస్తుత దేశ జనాభా కూర్పు ఎలా ఉందంటే.. పద్నాలుగేళ్ల లోపువారు 24 శాతం మంది ఉంటే పనిచేసే స్థితిలో ఉన్న వారు (15 - 64) వారు 68 శాతం మంది ఉన్నారు. మిగిలిన ఏడు శాతం మంది 65 ఏళ్లపైబడ్డ వృద్ధులు!

### అయితే ఏంటి?

2050 నాటికి దేశంలో 65 ఏళ్లపైబడ్డ వారు మొత్తం జనాభాలో 20 శాతానికి చేరుకుంటారని అంచనా. అంటే.. సుమారు 19 కోట్ల మంది పని చేసే స్థితిలో ఉండరు. వీరందని పోషణ భారం ఇతరులపై పడనుంది. వృద్ధుల ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వాలు మరింత ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది. జర్మనీ, ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల్లో ప్రస్తుతం ఇదే పరిస్థితి. ఫలితంగా ఆయా దేశాల గ్రామీణ ప్రాంతాలు దాదాపుగా నిర్మానుష్యమైపోయాయి. యువత ఉపాధివేటలో నగరాలకు మళ్లిపోవడం దీనికి కారణం. మన పల్లెల్లోనూ ఇదే పరిస్థితి. దేశం యూరోపియన్ దేశాల మాదిరిగా వృద్ధాప్య సంక్షోభం ఎదుర్కోకుండా ఉండాలంటే మౌలిక సదుపాయాలు (వృద్ధుల కోసం ప్రత్యేక ఆసుపత్రులు, ప్రభుత్వ పథకాలు వంటివి)పై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలి. అలాగే ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలి. ఇందుకు తగినట్టుగా విధానాలు మార్చాలి. పిల్లల పెంపకం ఒక భారం కాకుండా ఉండేలా తగిన ఆర్థిక సంస్కరణలు తీసుకురావాలి.

# తిరగబడిన నేపాల్!



చిన్న నిప్పురవ్వ చాలు... పెనుమంటలు ఎగిసిపడటానికి! ఒక్క కారణమే చాలు... అసంతృప్తి పెల్లుబుకటానికీ, అధికార పీఠాల్ని కూలదోయటానికీ!! ఆ మధ్య శ్రీలంకలో, మొన్న బంగ్లాదేశ్‌లో, నెల క్రితం ఇండోనేసియాలో రోడ్లపైకి వెల్లువలా వచ్చిపడిన యువత శక్తేమిటో నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి గ్రహించలేకపోయారు. నిరసనంటే తెలియని, ఉద్యమమంటే ఎరుగని 'జెన్ జీ' తరాన్ని తక్కువ అంచనా వేశారు. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమం మొదలై 36 గంటలు కాకుండానే ఆయనకు పదవీ భ్రష్టత్వం తప్పలేదు. అధ్యక్షుడు రాంచంద్ర పౌద్వాల్ సైతం రాజీనామా చేశారు. కానీ ఈలోగా హింస పెల్లుబికి పార్లమెంటుకు నిప్పంటుకుంది. అధ్యక్షుడు, ప్రధాని భవంతులు తగలడిపోయాయి. మంత్రుల నివాసాలూ, పార్లమెంటు ఉన్న సింఘా దర్బార్ ఆవరణ ఉద్యమకారుల లక్ష్యంగా మారింది. మంత్రుల్ని రక్షించటానికి ఆర్మీ హెలికాప్టర్లు రంగ ప్రవేశం చేయాల్సివచ్చింది. మాజీ ప్రధాని, పాలకపక్షంలో భాగస్వామిగా ఉన్న నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవ్‌బా, ఆయన భార్య విదేశాంగమంత్రి అర్జురామా దేవ్‌బా, నేపాల్ మావోయిస్టు పార్టీ నేత, మాజీ ప్రధాని ప్రచండ తదితరుల ఇళ్లపై దాడులు చేయగా, దేవ్‌బా దంపతులపై దౌర్జన్యం చేసి, నెత్తురోడుతున్న దేవ్‌బాను ఈడ్చుకెళ్లారు. భద్రతా దళాల కాల్పుల్లో 19 మంది మరణించగా, దాదాపు 500 మంది గాయపడ్డారని చెబుతున్నారు. చెప్పుకోదగిన నాయకుడు లేకున్నా సోమవారం ఉదయం వందల మందితో మొదలైన ఉద్యమం మధ్యాహ్నానికే వేలసంఖ్యకూ, అటు తర్వాత లక్షల్లోకి మారింది. దేశ రాజధాని కఠ్మాండూను దాటి జిల్లాలకు వ్యాపించింది. లాఠీచార్జి, బాష్పవాయు గోళాలు, రబ్బరు బుల్లెట్లు, చివరకు కాల్పులు ఫలితాన్నివ్వలేదు సరిగదా... ఆగ్రహించిన గుంపులు అధికార సౌధాలపై పడ్డాయి. హింసకు దిగొద్దన్న వినతులు బేఖాతరు కావటంతో ఉద్యమాన్ని విరమిస్తున్నామని నిర్వాహకులు ప్రకటించాల్సి వచ్చింది. మొదట ఉద్యమం శాంతియుతంగా ప్రారంభమైంది. దానికి ప్రభుత్వమే ఆజ్యం పోసింది. సామాజిక మాధ్యమాల ద్వారా పిలుపందుకుని వస్తున్న విద్యార్థులు, యువతతో ఆ ప్రాంతం నిండుతుండగానే ప్రభుత్వం యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర 26 వెబ్ సైట్లను నిలిపివేసింది. ఆ మాధ్యమాలు పన్నులు చెల్లించకపోవటం వల్లే నిలిపేశామని సంజాయిషీ ఇచ్చినా నిజమేమిటో అందరికీ తెలుసు. కనబడే కారణం మాధ్యమాల నిషేధమే అయినా అక్కడ నెలకొన్న ఆర్థిక సంక్షోభం అసలు హేతువు. సగటున రోజుకు రెండు వేలమంది పొట్టనింపుకోవటానికి దూర తీరాలకు వలసపోయే దుఃస్థితి నెలకొంది. దీన్ని సరిచేయకపోగా ప్రాజెక్టులన్నీ అవినీతి మయంగా మారాయి. సంపన్నుల పిల్లలు విదేశాల సందర్శనకు పోయి విలాసాల్లో గడుపుతూ సామాజిక మాధ్యమాల్లో ఆ దృశ్యాలు షేర్ చేయటం సహజంగానే నిరుద్యోగంతో దుర్భర జీవనం సాగిస్తున్న యువతలో ఆగ్రహాన్ని కలిగించింది. ఇందుకు ప్రస్తుత పాలక పక్షంలోని సీపీఎన్(యూఎంఎల్), నేపాలీ కాంగ్రెస్‌లతోపాటు అరకొర సీట్లతో కింగ్‌మేకర్‌గా మిగిలిపోయిన మావోయిస్టు పార్టీ సైతం సిగ్గుపడాలి. శ్రీలంకలో మూడేళ్ల క్రితం, నిరుడు బంగ్లాదేశ్‌లో, నేడు నేపాల్‌లో ఒకే మాదిరి దృశ్యాలు కనిపించటం యాదృచ్ఛికం కాదు. ఈ మూడు ఉద్యమాలూ యువత, విద్యార్థుల నాయకత్వంలోనే జరిగాయి. మూడింటి మధ్యా కనబడే మరో పోలిక ఏమంటే... వీటికి చైనాయే అధిక వడ్డీలకు అప్పులిచ్చి ఆర్థికంగా కుంగదీసింది. ఉదాహరణకు నేపాల్ పౌర విమానయాన మౌలిక సదుపాయాల మెరుగు కోసమంటూ తలపెట్టిన పోఖరా అంతర్జాతీయ విమానాశ్రయానికి చైనా ప్రధాన రుణదాత. 2,200 కోట్ల డాలర్ల ఈ ప్రాజెక్టు రెండేళ్ల క్రితం సాకారమైంది. కానీ అది వృథా వ్యయమని కొన్నాళ్లకే తేలిపోయింది. అందులో 10.5 కోట్ల డాలర్లకు పైగా అవినీతి జరిగిందని నిర్ధారణ అయింది. ఆ రుణాన్ని రీషెడ్యూల్ చేయాలని నేపాల్ కోరుతున్నా చైనా ససేమిరా అంటోంది. బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్(బీఆర్ఐ) ప్రాజెక్టు కూడా కష్టాల్లో పడింది. సరిగ్గా ఆగ్రహ జ్వాలల్లో నేపాల్ మండుతుండగా ఓలి శర్మ చైనా పర్యటన ముగించుకుని రావటం గమనించదగ్గది.

# ప్రజారోగ్యం విలవిల




ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ ప్రజల ఆరోగ్యం మీదే ఆధారపడి ఉంటుంది. కానీ స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ కనీస ప్రాథమిక వైద్య అవసరాలు తీర్చలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయంటే%ా% వారికి మనుషుల ప్రాణాలంటే విలువ లేకపోవడమే. ఏటా వాతావరణ మార్పులతో కమ్మేస్తున్న సీజనల్ వ్యాధులు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కరోనా కంటే ప్రమాదకరంగా వైరల్ జ్వరాలు భయపెడుతున్నాయి. దానికి నమోదవుతున్న కేసులే ఉదాహరణ. రోజురోజుకు అంటువ్యాధులతో పాటు ఇతర కొత్త జబ్బులు పుట్టుకొస్తున్నాయి. ప్రబలుతున్నాయి. డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, విష జ్వరాలతో మనిషి చిక్కి శల్యమవుతున్నాడు. ఆరోగ్యాన్ని కాపాడుకునేం దుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి అప్పుల పాలవుతున్నారు. ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని పాలకులు చెప్పుకుంటున్నా ప్రాథమిక వైద్యరంగం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. ఇటీవల దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో వర్షాలు బాగా కురిశాయి. వర్షాలు, వరదలతో జనం బెంబేలెత్తారు. తీవ్ర ఆస్తి నష్టాన్ని కలిగించాయి. వ్యాధులు కూడా చుట్టుము ట్టాయి. ఒక్కొక్కచోట ఒక్కో పరిస్థితి ఉంది. ముఖ్యంగా తెలంగాణలో పరిస్థితి దారుణంగా తయారైంది. ఒకవైపు వర్షాలు, వరదలతో భారీగా నష్టం చేకూర్చింది. దాన్నుంచి తేరుకోకముందే పారిశుధ్యం లోపించి ప్రజలు అనారోగ్యం బారినపడ్డారు. వైరల్ ఫీవర్ కేసులు పెరిగాయి. జ్వర పీడితులు లేని ఇల్లు లేదంటే ఆశ్చర్యకరమే. జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు క్యూ కట్టారు. హైదరాబాద్‌లోని గాంధీ, నిలోఫర్, ఉస్మానియా, ఫీవర్ ఆస్పత్రులతో పాటు జిల్లా ఆస్పత్రులు రోగులతో కిక్కిరిసిపోయాయి. ఆగస్టులో సగటున 400 నుంచి 600 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఆ సంఖ్య 800కి పెరిగింది. ప్రధాన ఆస్పత్రుల్లో ఓపీ, ఇన్‌పేషెంట్ల సంఖ్య బాగా పెరిగింది. 40 శాతం పైనే పెరిగిన కేసుల సంఖ్య.. సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. జనం విలవిలలాడుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు ఏజెన్సీల్లో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది ఇప్పటికే రాష్ట్రంలో 5 వేల డెంగీ కేసులు నమోదు కాగా ఆగస్టు నెలలోనే 300 డెంగీ కేసులు నమోదయ్యాయి. అనధికారికంగా ఇంకా ఎన్నో కేసులు ఉన్నాయి. దీనికంతటికీ ప్రభుత్వం వద్ద ముందు చూపులేకపోవడమే. వర్షాకాలం ప్రారంభం సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలడం సర్వసాధారణం అని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం నిర్లక్ష్య ధోరణికి పరాకాష్ట. డాక్టర్లు లేకుండా పీహెచ్‌సీలు ఉండటం, కావాల్సిన మందులు లేకపోవడం, అపరిశుభ్రంగా ఉండటం వల్ల చిన్న చిన్న రోగాలకూ పట్టణ ప్రాంతాలకు వచ్చి రోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు. పిహెచ్‌సీలను పటిష్టం చేసుకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు లేకపోతే పరిస్థితి మరింత అదుపుతప్పేదేమో. వాస్తవానికి బడ్జెట్లో వైద్యానికి పెట్టిన కేటాయింపులు నామమాత్రమే. అవి కేవలం వేతనాలు, కొత్త భవనాల నిర్మాణాలకు కేటాయింపులు ఉన్నాయి తప్ప ఇతర వాటికి లేవని చెప్పవచ్చు. కానీ కేరళ ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. దానికి ప్రధాన కారణం అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసుకోవడం. ప్రతీ గ్రామంలో ఫ్యామిలీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల కేరళ వైద్యరంగాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపిందనడంలో సందేహం లేదు. కరోనా లాంటి ఎన్నో వైరస్‌లను తట్టుకుని ప్రజలందరిని ఆరోగ్యంగా ఉంచడానికి అక్కడ తీసుకున్న జాగ్రత్తలు, అమలు చేసిన విధానాలు కారణం. పారిశుధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటే.. ప్రతీ సంవత్సరం విషజ్వరాల కేసులు పెరుగుతూనే ఉంటాయి. సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం కూడా అపరిశుభ్రతకు ఒక కారణం. పాలకవర్గాలు లేవన్న సాకుతో కేంద్రప్రభుత్వం కూడా నిధులు ఇవ్వకుండా ఉండటం దారుణం. అన్నింటికన్నా ముందు పిహెచ్‌సీలను బలోపేతం చేసి ప్రాథమిక ఆరోగ్యరంగాన్ని కాపాడాలి. చాలా దేశాల్లో ప్రభుత్వ ఆస్పత్రులే ఎక్కువ సేవలు అందిస్తుంటే, మన దగ్గర మాత్రం ప్రయివేటు, కార్పొరేట్ రంగాలది సింహభాగం. వైద్యం కోసం ప్రజలు సొంతంగా ఖర్చు చేసే సొమ్ము 87 శాతంగా ఉండటం విస్మయం కల్గిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు కల్పించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ప్రాణాలు కోల్పోవల్సిందేనా. సాధారణంగా సీజనల్ వ్యాధుల నివారణకు చేపట్టాల్సిన చర్యలకు ప్రభుత్వం ఇంతవరకు ప్రణాళికలు చేపట్టలేదు. ప్రజారోగ్యానికి కావాల్సిన వైద్యులను కేటాయించడం, మందులను ఆస్పత్రులకు సమకూర్చడం చాలా ముఖ్యమైనవి. పరిసరాల పరిశుభ్రత, మంచినీటి వసతి కల్పించగలిగితే అనేక రోగాలను నివారించవచ్చు. అందుకే 'అందరికీ ఆరోగ్యం' నినాదాన్ని సాకారం చేయాలంటే ఆరోగ్య వ్యవస్థను మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదిలేసే విధానాలను పాలకులు విడనాడాలి. ప్రజారోగ్యాన్ని రక్షించాలి.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499